కక్షిదారులు రాజీ కుదుర్చుకోవడమే రాజమార్గం

జూనియర్ సివిల్ జడ్జి,న్యాయమూర్తి హేమలత

నర్సాపూర్, మార్చి 28, ప్రభాతవార్త : కక్షి దారులు రాజీ కుదుర్చుకోవడమే రాజమార్గమని నర్సా పూర్ మున్సిఫ్‌కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎం.హేమలత అన్నారు. శనివారం మున్సిఫ్ కోర్టులో జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా కక్షిదారుల మధ్య రాజీ కుదిర్చి వీలైన కేసు లను పరిష్కరించారు. న్యాయమూర్తి హేమలత మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం పొందవచ్చన్నారు. ఇరువర్గాలకు చెందినవారు క్షణికావేశంలో తగాదాలు పడి ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరిగి తమ విలువైన సమ యాన్ని వృధా చేసుకోవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్ రాఘవేందర్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ శ్రీధర్‌రెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ లీగల్ సర్వీస్ బీచ్‌మెంబర్ న్యాయ వాది మధుశ్రీశర్మ లీగల్ సర్వీస్ న్యాయవాది సిహెచ్ స్వరూపరాణి, సీనియర్ న్యాయవాది అంజిరెడ్డి శ్రీని వాస్, న్యాయవాదులు సత్యనారాయణ సుధాకర్ ఆనంద్‌కుమార్ ప్రభు రాజునాయక్ రవినాయక్ ఎంఏ బేగ్, బ్యాంకు మేనేజర్ కోర్టు కానిస్టేబుల్స్ లీగల్ సర్వీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

4న ఇసుక నిల్వలు వేలం పాట

చిలిపిచెడ్, మార్చి 28 ప్రభాతవార్త :

చిలిపిచెడ్ మండలంలో అక్రమంగా మంజీర నది నుండి తరలించి గ్రామాల్లో నిల్వ చేసిన ఇసుక నిల్వలను ఏప్రిల్ 4వ తేదీన వేలం పాట నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సహదేవ్ తెలిపారు. మండల పరిధిలోని గంగారం గ్రామంలో 17 ట్రాక్టర్లు 51 టన్నులు, ఇసుక నిల్వలను ఇటీవల స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అక్రమంగా నిల్వ చేసిన ఇసుక సీజ్ చేశామని, వేలం పాటలో పాల్గొనేందుకు ఆసక్తి గల వారు రూ.5 వేలు డీడీ తహసీల్దార్, చిలిపిచెడ్ పేరున ముందుగా జమ చేయాల్సి ఉంటుందన్నారు.

ఏప్రిల్ 2వ తేదీలోగా డీడీ తహసీల్దారు కార్యాలయంలో అందజేసిన అనంతరం వేలం పాటలో పాల్గొనేం దుకు అర్హులని సూచించారు. వేలం పాటలో పాల్గొనే వారెవరైనా నిర్దేశించి సమయంలోగా డీడీలు తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని తహసీల్దార్ సహదేవ్ కోరారు.

మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి సాయిరమాదేవి

లోక్ అదాలత్‌లో వన్ టైం

సెటిల్‌మెంట్ చేసుకుని లబ్ధిపొందాలి

జిల్లా న్యాయమూర్తి సాయిరమాదేవి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

లోక్ అదాలత్ ద్వారా వన్ టైం సెటిల్మెంట్ చేసుకొని లబ్ధిపొందాలని జిల్లా న్యాయమూర్తి కె.సాయిరమాదేవి సూచించారు. జిల్లా కేంద్రంలోని కోర్టు హాల్‌లో శనివారం లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించి లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కరించుకోవడానికి వీలున్న డ్రంక్ అండ్ డ్రైవ్, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ తగాదాలు తదితర కేసులను కక్షిదారుల సమ్మతితో వన్ టైం సెటిల్మెంట్ ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి కె.సాయిరమాదేవి మాట్లాడుతూ రాజీ మార్గం రాజ మార్గం అన్నారు. సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే బాధ లేకుండా లోక్ అదాలత్ ద్వారా వెంటనే పరిష్కరించుకునేందుకు అవకాశం ఉందన్నారు. కక్షిదారుల సమయం వృధా అవ్వడమే కాకుండా లబ్ధి కూడా సత్వరమే జరగడంతో లబ్ధి కోసం నిరీక్షించాల్సిన అవసరం లేదన్నారు.ఈ యేడు నిర్వహిస్తున్న ఈ మొదటి లోక్ అదాలత్ కార్యక్రమం కోసం జిల్లా కోర్టులో ఏడు బెంచ్‌లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. హుస్నాబాద్, గజ్వేల్, చేర్యాల కోర్టులలో సైతం లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు,న్యాయవాదులు, పోలీసు అధికారులు, కక్షిదారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

2న గ్రామసభల నిర్వహణకు సిద్ధం కావాలి

జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2న జిల్లా వ్యాప్తంగా గ్రామసభల నిర్వహణకు సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో శనివారం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల లో గ్రామసభలు నిర్వహించి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పథకాలను వివరించడం పథకాల ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులతో మాట్లాడించాలన్నారు. ప్రజల నుంచి అవసరమైన సలహాలు, సూచనలుస్వీకరించడం తదితర కార్యక్రమాలను విజయ వంతంగా నిర్వహించడానికి శాఖల వారీగా నిర్వహించేందుకు శాఖల వారీగా జిల్లా, డివిజన్, మండల, గ్రామ పంచాయతీ స్థాయి వరకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన పనుల, లబ్ధిదారుల వివరాలను అన్ని స్థాయిల అధికారులు పూర్తిగా తెలుసుకొని ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో డిఆర్వో నాగరాజమ్మ, డిఆర్‌డిఎపిడి జయదేవ్ ఆర్య, సీఈఓ రమేష్, డిపివో రవీందర్, డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా సక్రమంగా నిర్వహించాలి...

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

పట్టణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని మున్సిపాలిటీల లో పారిశుధ్య, తాగునీటి సరఫరా సక్రమంగా నిర్వహించాలని లోకల్ బాడీస్ జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వేసవి కాలంలో తాగునీరు సరఫరాలో ఇబ్బంది కలగకుండా అన్ని మున్సిపాలిటీలలో ప్రత్యేకంగా పర్యవేక్షించాలని. పట్టణాలు అపరిశుభ్రంగా ఉంటే ప్రజల ఆరోగ్యం బాగుండదని, ప్రతి మున్సిపాలిటీలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పట్టణానికి ఆదాయాన్ని సమకూర్చే పన్నులను సకాలంలో వసూలు చేయాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రభుత్వం సూచించిన విధంగా అమలుచేసి ప్రజాప్రతినిధులు, ప్రజలను భాగస్వామ్యంచేసి పట్టణాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో దుబ్బాక,హుస్నాబాద్,గజ్వేల్, చేర్యాల మున్సిపల్‌కమిషనర్లు పాల్గొన్నారు.

గొంగ్లూర్ గ్యాస్ వినియోగదారులకు తప్పని తిప్పలు

-గ్యాస్ కోసం తెల్లవారు జామునుంచి పడిగాపులు

పుల్‌కల్, మార్చి 28, ప్రభాతవార్త: మండల ప్రజలకు గ్యాస్ తిప్పలు తప్పడం లేదు. గ్యాస్ సిలెండర్ కోసం బుకింగ్ చేసి పక్షం రోజులు గడుస్తున్నా సిలెండర్ ఇవ్వడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు గ్యాస్‌ను సరఫరా చేస్తున్న స్వరణ సాయి భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ప్రజలు పడుతున్న పాట్లను పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా వినవస్తున్నాయి. ఏజన్సీ నిర్వాకం మూలంగానే సిలెండర్‌ల కొరత ఏర్పడుతోందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఏజన్సీకి గ్యాస్ వస్తుందన్న విషయం తెలుసుకున్న వినియోగదారులు శనివారం తెల్లవారుజామునుంచే ఖాళీ సిలెండర్ లతో క్యూలైన్లో నిలబడి తోపులాడుకునే వరకు పరిస్థితి దారితీసింది. గోదాంకు 341 సిలెండర్‌ల లోడు రావడంతో క్యూలైన్లో ఉన్న కొందరికే సిలెండర్‌లు దొరకగా సిలెండర్‌లు అందుకోలేని వినియోగదారులు గోదాం నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్యాస్ కొరతరాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.



గొంగ్లూర్ గ్యాస్ గోదాం వద్ద బారులు తీరిన వినియోగదార్లు

ధాన్యం కొనుగోలును పకడ్బందీగా చేపట్టాలి

- ✱ రైతులు దళారులను ఆశ్రయించ వద్దు
- ✱ ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటాం
- ✱ అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ✱ మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతిమాసింగ్

మెదక్, మార్చి 28, ప్రభాతవార్త : మెదక్ యాసంగి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా చేపట్టాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో సివిల్ సప్లై, వ్యవసాయ, పోలీస్, గ్రామీణ అభివృద్ధి, రెవెన్యూ, రవాణా, రైస్ మిల్లర్ అసోసియేషన్ యాజమాన్యాలతో యాసంగి వరి కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతులు దళారులను ఆశ్రయించవద్దన్నారు. ప్రభుత్వ ఒక క్వింటాల్ ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,389, సాధారణ రకానికి రూ. 2,369 నిర్ణయించిందన్నారు. ఏప్రిల్1నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ప్రారంభించాలని పిలుపునిచ్చారు. యాసంగి సీజన్‌కు 4,45,466 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడానికి లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 413 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో ఐకెపి154, పిఎసిఎస్ 224, డీసీఎంఎస్ 9, ఎఫ్‌పిఓ 26, మొత్తం 413 కేంద్రాలు ప్రారంభం కానున్నాయన్నారు. రైతులవద్ద ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటామన్నారు. ధాన్యం కొనుగోలులో నాణ్యతప్రమాణాలు పాటించాలని సూచించారు. వడగండ్లు, అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సరైన తేమశాతాన్ని నమోదుచేసి, ట్యాబ్ ఎంట్రీ చేయాలన్నారు. ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడీ క్లీనలలో సమస్యల తలెత్తితే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్డీఓ రమాదేవి, గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి దేవ్‌కుమార్, జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద్, సివిల్ సప్లై మేనేజర్ జగదీష్, ట్రాన్స్‌కో అధికారి శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

ఎడ్ల బండ్ల ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

నేత్రపర్వంగా ఎడ్ల బండ్ల ఊరేగింపు మహోత్సవం

జెండా ఊపి ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ చైర్మెన్ సుహాసినిరెడ్డి

కొడిపల్లి, మార్చి 28, ప్రభాతవార్త: తెలంగాణ గ్రామ దేవతులకు జాతర ఉత్సవాలు జరిపి, బండ్ల ఊరేగింపు నిర్వహించిన విధంగానే శ్రీరామ నవమి సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం మరసటిరోజు శ్రీఅభయ రామాలయం చుట్టూ బండ్ల ఊరేగింపు కార్యక్రమం నేత్రపర్వంగా జరిగాయి. శనివారం కొడిపల్లిలోని శ్రీఅభయ రామాలయ 33వ వార్షికోత్సవంలో భాగంగా సర్పంచ్, సర్పంచుల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు చంద్రం కృష్ణాగౌడ్ స్వగృహం ఎదుట గౌడ్స్ వారి ఎడ్లబండిని రంగురంగులతో అంగరంగ వైభవంగా రంగులు వేసి, బండికి పట్టు వస్త్రాలతో అందంగా ముస్తాబించిన తర్వాత సాంప్రదాయంగా ఎల్లమ్మ తల్లి గట్టం పెట్టి, సాకలి వారి చేత రతి పేర్చిన పిదప గ్రామ పూరోహితుడు కోలచల రాజేశ్వర్ శర్మ పంతుల వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం 20 మంది ప్రత్యేక డప్పు కళాబృందంతో డప్పుచప్పుల నడుమ డప్పు కళాకారుల నృత్యాల నడుమ బండ్ల ఊరేగింపు మహోత్సవంకు తరలి వెళ్లారు. కాగా జిల్లా గ్రంథాలయ చైర్మెన్ చిలుముల సుహాసినిరెడ్డి జై శ్రీరామ్ జెండా పూపి ఘనంగా బండ్ల ఊరేగింపు మహోత్సవ వేడుకలను ప్రారంభించారు. 20 ఏళ్ల తర్వాత అత్యంత్య వైభవంగా 12 ఎడ్ల బండ్లు, ఆటోలు, కార్లు, ట్రాక్టర్లతో శ్రీఅభయ రామాలయ చుట్టు బండ్ల ఊరేగింపు కార్యక్రమం కనుల పండుగా కనివిని ఏరగని రీతిలో ఈ ఉత్సవాలు జరిగాయి. కొడిపల్లి గ్రామంలోని ప్రతి కుల సంఘం ఆధ్వర్యంలో ఒక్క ఎడ్ల బండిని సుందరంగా తయారు చేసి, ఎడ్లను అందంగా తయారు చేసి బండ్లను భారీ బాణసంచి పేల్చుతూ, యువకుల బండ్ల ఏదుట నృత్యాల నడుమ కొనసాగిన బండ్ల ఊరేగింపు దృశ్యాని తిలకించడానికి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చినారి. కాగా ఉదయం ఆలయం వద్ద సమూహిక సత్యానారాయణ స్వామి మంత్రాలను జపించిన తర్వాత భక్తులకు తీర్థప్రసాదాలను అందించి, అన్నవితరణ కార్యక్రమం ఆలయ కమిటి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున్‌గౌడ్, గ్రామ వార్డు సభ్యులు మక్బూల్, దేవేందర్ కుమార్, అజ్మీర రమేష్, ప్రశాంత్, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు శ్రీనివాస్ గుప్త, నాంధ్ల వెంకటేశం గుప్త, ఉదుత వెంకటేశం, ఉదుత మురళి, ఉదుత కృష్ణ, కుర్మ సంఘం జిల్లా నాయకులు కుర్మ లక్ష్మణ్ యాదవ్, ముదిరాజ్ సంఘం నాయకులు మాటూరి శాకయ్య, భుజిరంపేట మల్లేశం, యాదవ్‌సంఘం నాయకులు గొల్ల గోపాల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు రాగుల భూమయ్య పటేల్, శరత్ కుమార్, మురళినాయక్, సత్యనారాయణ గౌడ్, పుండరీకం గౌడ్, రమేశ్ గౌడ్, చంద్రం కిషోర్ గౌడ్, చంద్రం వెంకటేశం గౌడ్, చంద్రం దుర్గాగౌడ్, మహమ్మద్ నగర్ సొసైటీ సిఈవో దుర్గయ్య గౌడు, డాక్టర్ పురుషోత్తం, దర్జి చంద్రం, పెంచలయ్య, వీరేశం గౌడ్, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి

పంటల సాగులో ఆధునిక పరిజ్ఞానంతో అధిక లాభాలు

-ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి

ములుగు, మార్చి 28 (ప్రభాతవార్త): రైతులు ఆధునిక పరిజ్ఞానాన్ని వాడినప్పుడే ఉద్యాన పంటల సాగులో ఖర్చులు తగ్గి, నికర ఆదాయాలు లభిస్తాయని తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం పరిధిలోని షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక కింద రైతు విజ్ఞాన యాత్రను ప్రారంభించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. ఉద్యాన ఆధారిత పరిశ్రమలు నెలకొల్పేందుకు పరిశ్రమలు ఎదురుచూస్తుండడంతో భవిష్యత్తులో ఉద్యాన పంటలకు మరింత ఆదరణ ఉంటుందని ఆయన అన్నారు.మహారాష్ట్రలోని భారామతి జిల్లాలోని ప్రముఖ కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి రైతులు ఆధునిక పరిజ్ఞానాన్ని పెంచుకునేందుకు గానూ పెద్దపల్లి జిల్లా నుండి బయలుదేరారు. కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకటరమేష్ నేతృత్వంలో 40 మంది రైతుల బృందం బయలుదేరింది. కొన్ని సంవత్సరాలుగా మేలైన వర్షాల వల్ల వరి, పత్తి అధికంగా రైతులు సాగు చేస్తున్నారని, అయితే ఎల్‌నినో నేపథ్యంలో అన్ని పంటలతో పోలిస్తే కూరగాయల సాగే తక్కువ నీటితో సాధ్యమని అన్నారు. గోదావరి, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిధిలోని భూములు సారవంతంగా ఉండడం, అలాగే నీటి లభ్యత పుష్కలంగా ఉండడంతో ఈ ప్రాంతంలో కూరగాయల సాగు ఇంకా లాభదాయకమని డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు. రైతులు రసాయన పురుగుమందుల అవశేషాలు తగ్గించేందుకు స్థానికంగా లభించే వనరులతో జీవ సిలింద్ర నాశనలు, అలాగే జీవన ఎరువులు తయారు చేసుకొని వాడుకోవచ్చని తెలిపారు. బిందు సేద్య పద్దతి ఉపయోగిస్తే తక్కువ నీటితో వేసవి కాలంలో సైతం ఎక్కువ విస్తీర్ణంలో కూరగాయలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. సంప్రదాయ మూస ధోరణి పద్ధతులకు భిన్నంగా ఆధునిక పరిజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ డీన్ డాక్టర్ జే.చీనా, విస్తరణ సంచాలకులు డాక్టర్ టి.సురేష్‌కుమార్, కన్సల్టెంట్ డాక్టర్ కె.వీరాంజనేయులు, కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.రమేష్, ప్రొఫెసర్ పిడిగం సైదయ్య, రైతులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

కొడకండ్లలో తైబజార్ వేలం

గజ్వేల్ టౌన్, మార్చి 28 (ప్రభాతవార్త):

గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలో ఈనెల 30వ తేదీ సోమవారం తైబజార్ వేలం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ముంద్రాతి లక్ష్మి తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొనే వారు రూ.5వేలు డిపాజిట్ చెల్లించాలని, ఇది వరకు బకాయి ఉన్న వారు అనర్హులని తెలిపారు. వేలంపాట దక్కించుకున్న వారు సగం డబ్బులు ఏప్రిల్ 1వ తేదీన చెల్లించాలని, మిగతా సగం ఒక నెల రోజులలోపు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

పట్టణాభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలి

నర్సాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మాచునూరి లక్ష్మీరాజుయాదవ్.. మున్సిపల్ బడ్జెట్ సాధారణ సమావేశం

నర్సాపూర్, మార్చి 28, ప్రభాతవార్త

పట్టణాభివృద్ధి కోసం మున్సిపల్ పాలకవర్గం కలిసికట్టుగా కృషిచేసి సమస్యలు లేని నర్సాపూర్ పట్టణంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మాచునూరి లక్ష్మీరాజుయాదవ్ అన్నారు. శనివారం నర్సాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ మాచునూరి లక్ష్మీరాజుయాదవ్ అధ్యక్షతన పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో భాగంగా మున్సిపల్ కార్యాలయ నిర్వహణ, వివిధ అభివృద్ధి పనులపై పాలక వర్గం సభ్యులు చర్చించి సభ్యులందరికీ ఆమోదంతో పలు తీర్మానాలు చేశారు. అనంతరం మెదక్ జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్, జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు సూచనల మేరకు మున్సిపల్ 2026-27 ఆర్థిక సంవత్సరం అంచనాల వార్షిక బడ్జెట్, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సవరించిన బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బడ్జెట్ పూర్తి ఆదాయ వ్యయాల పద్దుల వారిగా గణాంక అధికారి ఆర్.సంతోషిరాణి చదివి వినిపించగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానించారు. బడ్జెట్‌లో రూపొందించిన ఆదాయ వ్యయాల వివరాలు 2026-27 ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన మొత్తం ఆదాయం సాధారణ నిధుల గ్రాంట్లు కలుపుకొని రూ.1936.95 లక్షలు 2026-27 ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన మొత్తం సాధారణ వ్యయం గ్రాంట్లు రూ.1931.75 లక్షలు కాగా 2026-27 సంవత్సరానికి అంచనా వేసిన మున్సిపల్ సాధారణ ఆదాయము రూ.905.95 లక్షలు 2026-27 సంవత్సరానికి అంచనా వేసిన మున్సిపల్ సాధారణ వ్యయం రూ. 900.45 లక్షలు 2026-27 సంవత్సరానికి అంచనా వేసిన ఆదాయం గ్రాంట్ల ద్వారా రూ. 1021.00 లక్షలు. 2026-27 సంవత్సరానికి అంచనావేసిన వ్యయం గ్రాంట్ల ద్వారా రూ. 969.00 లక్షలు 2026-27 సంవత్సరానికిగాను 10 గ్రీన్ బడ్జెట్‌కు కేటాయించిన సాధారణ నిధులు రూ. 142.90 లక్షలు అయితే 2026-27 ఆర్థిక సంవత్సరపు మిగులు బడ్జెట్ రూ. 26.51 లక్షలు లతోపాటు పట్టణంలో అత్యవసర పనులకు అభివృద్ధి పనులకు అందరి కౌన్సిల్ సభ్యుల ఆమోదం మేరకు బడ్జెట్‌ను కేటాయించడం జరిగింది.సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వనముల బుచ్చేష్‌యాదవ్, పాలకవర్గ సభ్యులు ఎం.నర్సమ్మ, అంతారం సుధీర్‌గౌడ్, అఫ్రీన్, మహమ్మద్ జరీనాబేగం, మహమ్మద్ మోహిజుద్దీన్, చింతకుంట శ్రీకాంత్, వంటేద్దు సునీత బాల్‌రెడ్డి, కందెల రాజు, మన్నె నిరంజన్‌దాస్, సమీనాబేగం, దుర్గప్పగారి సరళ ఆంజనేయులు గౌడ్, పంబల్ల లలిత బిక్షపతి, వివిధ శాఖల అధికారులు విద్యుత్ శాఖ హేయ్ రామ్మూర్తి, ఆర్టీసీ సూపర్డెంట్ ఎం.లక్ష్మణ్, వైద్య ఆరోగ్యశాఖ సిటిఓ సాలుబాయ్, ఏఈలు రాజకుమార్, సురేష్, వివిధ శాఖలఅధికారులు, మున్సిపల్ ఏఈ ఎన్. కిష్టయ్య మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



బడ్జెట్ సమావేశంలో పాలొన్న చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్, పాలక వర్గం సభ్యులు తదితరులు

కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి దంపతులు

కనుల పండువగా కోదండరాముని కళ్యాణం

స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన మంత్రి వివేక్ వెంకటస్వామి దంపతులు

ములుగు, మార్చి 28 (ప్రభాతవార్త): భద్రాచలంలో జరిగే సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తలపించే రీతిలో ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలోని శ్రీకోదండ రామస్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. సర్పంచ్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొన్యాల బాల్‌రెడ్డి మమత దంపతుల ఆధ్వర్యంలో ఈ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ప్రతిఏటా భద్రాచలంలో మధ్యాహ్నం కళ్యాణం జరిగితే క్షీరసాగర్ లో రాత్రి జరుగుతుంది. శ్రీరామనవమి సందర్భంగా గ్రామంలో కొలువుదీరిన శ్రీకోదండరామాలయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. కాగా మంత్రి వివేక్ వెంకటస్వామి దంపతులు ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి కన్యాదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్దండులైన వేద పండితులు, చిన్నజీయర్‌స్వామి ప్రియ శిష్యుడైన స్వామి చేత మంత్రోచ్ఛరణల మధ్య తదేవ లగ్నం తదేవ తారా బలం అంటూ కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం జరిగింది.

గ్రామాభివృద్ధికి నిధుల మంజూరు

క్షీరసాగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన కోదండరామస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి కళ్యాణ వేదికపై నుండి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. సర్పంచ్ బాల్‌రెడ్డి కోరిక మేరకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు, సిసి రోడ్ల నిర్మాణానికి కోటి రూపాయలు, అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా రేపటి నుండే వస్తుందంటూ మంత్రి హామీ ఇచ్చారు.

కేసు వివరాలు తెలుపుతున్న జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

వృద్ధ దంపతులపై దాడి కేసులో నిందితుడి అరెస్ట్

నగలు స్వాధీనం... 48 గంటల్లో కేసును ఛేదించిన పోలీసులు

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి శ్రీనివాసరావు

మెదక్, మార్చి 28, ప్రభాతవార్త : మెదక్ జిల్లా శంకరంపేట ఆర్ మండలంలోని జంగరాయి గ్రామంలో పట్టపగలు వృద్ధ దంపతులపై దాడిచేసి దోపిడీకి పాల్పడిన కేసును జిల్లా పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. కేవలం 48 గంటల వ్యవధిలోనే నిందితుడిని అరెస్ట్‌చేసి, 4తులాల బంగారు ఆభరణాలను రికవరీ చేశారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస్‌రావు కేసు వివరాలను వెల్లడించారు. జంగరాయి గ్రామానికి చెందిన తమ్మల అంజయ్య (85), సావిత్రమ్మ (80) అనే వృద్ధ దంపతులు ఈ నెల 25న మధ్యాహ్నం ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో, ముఖానికి ముసుగు ధరించిన ఒక వ్యక్తి లోపలికి చొరబడ్డాడు. వారిపై ఇనుప రాడ్డుతో విచక్షణారహితంగా దాడి చేసి, ఒంటిపై ఉన్న బంగారు గొలుసు, పుస్తెల తాడు, ఉంగరాన్ని లాక్కొని పరారయ్యాడు. బాధితుల కుమారుడు తమ్మల నర్సింలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును సవాలుగా తీసుకున్న ఎస్పీ, అదనపు ఎస్పీ మహేందర్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ పర్యవేక్షణలో రామాయంపేట సీఐ వెంకట్ రాజా గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. సాంకేతిక ఆధారాలు, నిఘా వర్గాల సమాచారంతో నిందితుడు వరిగే వెంకట నారాయణ (40) అని గుర్తించారు. నిందితుడు కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలానికి చెందినవాడు కాగా, ప్రస్తుతం తూప్రాన్‌లో నివసిస్తున్నాడు. శనివారం ఉదయం తూప్రాన్ బస్ స్టాప్ వద్ద నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి 2 తులాల బంగారు పుస్తెల తాడు, 1 తులాల గొలుసు, అర్ధ తులం బంగారు ఉంగరం, అలాగే నేరానికి వినియోగించిన గిజుళీ శ్రీలి వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అప్పుల బాధ నుంచి బయటపడేందుకు, సులభంగా డబ్బు సంపాదించాలనే దుర్బుద్ధితో నిందితుడు ఈ దారుణానికి ఒడిగట్టాడని ఎస్పీ తెలిపారు. బాధితులు తనకు బంధువులే అయినప్పటికీ, వారు వృద్ధులు కావడాన్ని అదునుగా చూసుకుని పక్కా పథకం ప్రకారం దాడికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. కేసును అతి తక్కువ సమయంలో ఛేదించిన పోలీస్ బృందాన్ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, వారికి ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

కొడుపాకలో ఇసుక కుప్పలు సీజ్

పాపన్నపేట, మార్చి 28, ప్రభాతవార్త :

కొడుపాక గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేసిన 15 ట్రాక్టర్ల ఇసుకను శుక్రవారం రాత్రి సీజ్ చేసినట్లు తహశీల్దార్ సతీష్ తెలిపారు. మంజీర నది నుండి కొంతమంది అక్రమంగా ఇసుక తీస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేశామన్నారు. అక్రమంగా ఇసుకు తీస్తే, సీజ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్పి సత్తు స్వామి, పోలీసులు పాల్గొన్నారు.



కొడుపాకలో సీజ్ చేసిన అక్రమ ఇసుక కుప్పలు

దేవాలయాల వద్ద పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

దూద్‌బౌలిలో పర్యటిస్తున్న బహదూర్‌పుర డిఎంసి అహ్మద్ షఫీల్లాహ్,

చార్మినార్, మార్చి 28 ప్రభాతవార్త : బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో శనివారం బహదూర్‌పుర డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ అహ్మద్ షఫీల్లాహ్ పర్యటించారు. వచ్చే నెల రెండవ తేదీన జరగనున్న శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా దూద్‌బౌలి శ్రీ గణేష్ దేవాలయం, మహారాజ్‌గంజ్ శ్రీ హనుమాన్ మందిరం, కామాటిపురలోని పాతాళ హనుమాన్ మందిరం, మల్లిఖార్జున స్వామి దేవాలయ, ఫత్తేదర్వాజ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, కిషన్ బాగ్ కాళభైరవ్ దేవాలయం, చందూలాల్ బారిదరి, మురళీనగర్‌లలోని శ్రీ హనుమాన్ దేవాలయాల వద్ద మట్టి, చెత్త కుప్పలు లేకుండ తగు చర్యలు తీసుకోవాలని బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ బహదూర్‌పుర డిఎంసి అహ్మద్ షఫీల్లాహ్‌ను కోరారు. బహదూర్‌పుర నియోజకవర్గంలోని అన్ని దేవాలయాలు వద్ద పరిశుభ్రంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటామని డిఎంసి అహ్మద్ షఫీఉల్లాహ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్, శానిటేషన్ సూపర్ వైజర్ శ్రీనివాస్, ఎస్‌ఎఫ్‌ఎ శ్రీకాంత్ పాల్గొన్నారు.

సీఎం సార్ మీరే దిక్కు

-గతంలో కేటాయించిన స్థలాలే ఇవ్వాలి

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జెఎన్‌జేహెచ్ఎస్ సభ్యుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త: పేట్ బషీరాబాద్, నిజాంపేట్ స్థలాలనే కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ(జెఎన్‌జేహెచ్ఎస్) సభ్యులు విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ సభ్యులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి 16 ఏళ్ల నుంచి తాము పడుతున్న కష్టాలను వివరించారు. హైదరాబాద్‌లో ఉద్యోగ బాధ్యతలు చూస్తున్న జర్నలిస్టులకు నగరానికి సుదూరంగా ఇవ్వడం సరికాదన్నారు. ఇప్పటికే దాదాపు 90 మంది సభ్యులు చనిపోయారని, మరో 200 మందికి పైగా జర్నలిస్టులు వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారని సభ్యులు వాపోయారు. ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ ఇస్తే... 16 ఏళ్లు సొంతింటి సాకారం కోసం తాము పడుతున్న కష్టాలను వివరిస్తామని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ సభ్యులు వేడుకున్నారు. అరకొర జీతాలతో నెట్టుకొస్తున్న వెయ్యిమంది జర్నలిస్టులు. సొంతింటి కల నేరవేరుతుందనే ఆశతో ఎన్నో కష్టాలు పడి 16 ఏళ్ల కిందట ఒక్కొక్కరం 2లక్షల చొప్పున కట్టినట్లు సభ్యులు వెల్లడించారు. అందులో 12.33 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు జమ చేసినటు తెలిపారు.

31న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భగవాన్ శ్రీ మహావీర్ జన్మదినోత్సవం

ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న శ్రీ జైన్ సేవా సంఘ్ ప్రతినిధులు

సైఫాబాద్, మార్చి 28 ప్రభాతవార్త: జైన్ మతంలోని శ్వేతాంబర దిగంబరులకు అత్యంత ముఖ్యమైన పండువలలో ఒకటైన భగవాన్ మహావీరుని 2625 జన్మదినోత్సవాన్ని ఈ నెల 31వ తేదీన హైదరాబాద్ నగరంలో ఘనంగా నిర్వహిస్తున్నామని శ్రీ జైన్ సేవా సంఘ్ మార్గదర్శక మండల్ చైర్మన్ యోగేష్‌కుమార్‌సింగి తెలిపారు. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాలు చేసిన విలేకరుల సమావేశంలో సంఘ్ అధ్యక్షుడు ఉమేష్ బాజీరెచ్చ, ప్రతినిధులు కైలాష్ భండారి, వినోద్‌ముఖాన, విమల్ ముథ, సురేష్ సూరాన తదితరులతో కలిసి ఆయన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. మహావీర్ జయంతి అనేది జైనులు ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద జైన్ పండువ అని చెప్పారు. 31వ తేదీ ఉదయం 10 గంటలకు నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మహావీర్ జయంతిని అత్యంత వైభవంగా కన్నుల పండువగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర మైనార్టీల కమిషన్ సభ్యులు హిమాన్షు బాప్నా తదితరులు పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా నగరంలో ఊరేగింపు కూడా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ముత్తూట్ విద్యాదానం శాశ్వతం : లక్ష్మీనారాయణ

విద్యార్థులతో లక్ష్మీనారాయణ

సైఫాబాద్, మార్చి 28 ప్రభాతవార్త: గత 8 సంవత్సరాలుగా ముత్తూట్ సంస్థ విద్యార్థులకు ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్‌లను అందజేయడం అభినందనీయమని రిటైర్డ్ ఐపిఎస్ అధికారి లక్ష్మీనారాయణ చెప్పారు. విద్యాదానం శాశ్వతమని విద్యాదానం పొందిన వారు భవిష్యత్తులో ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. హిమాయత్‌నగర్‌లో శనివారం ముత్తూట్ సంస్థ కార్యాలయంలో 30 మంది పేద విద్యార్థులకు 50 లక్షల స్కాలర్‌షిప్‌లు రాష్ట్ర వ్యాప్తంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు ఆయన గోల్డ్ మెడల్స్, స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల జోనల్ హెడ్ బి.సంపత్, మేనేజర్ లక్ష్మీనారాయణమ్మ, రీజినల్ మేనేజర్ బిందు, రవికిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తన్మయుల్ని చేసిన పౌరాణిక పద్యనాటకములు



పౌరాణిక పద్యనాటకాల నటీనటులను సత్కరిస్తున్న గోపాలకృష్ణమూర్తి, వీరేంద్ర, ప్రసాద్ తదితర అతిథులు

నాంపల్లి, మార్చి 28 ప్రభాతవార్త : ప్రపంచ రంగస్థల దినోత్సవం, శ్రీరామ నవమిలను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, అలకాపురి సాయిమందిరం సౌజన్యంతో శ్రీ చోడేశ్వర నాట్యకళామండలి సమర్పణలో అద్భుతంగా ప్రదర్శింపబడిన శ్రీరామాంజేయ యుద్ధం; శ్రీకృష్ణరాయబా రము పౌరాణిక పద్యనాటకాలు విచ్చేసిక అశేషప్రేక్షకులను తన్మ యుల్ని చేసి ఆధ్యాత్మికమార్గంలో పయనింపజేశాయి. తాంద్ర సుబ్రహ్మణ్యం రచించిన శ్రీరామాంజనేయయుద్ధం పద్య పౌరాణిక నాటకంలో శ్రీరాముడుగా బి.నారాయణస్వామి, ఆంజనేయుడుగా ఎస్.వెంకటేశ్వర్లు, నారదుడుగా ఎం.రామ్మోహనరావులు; తిరుపతి వెంకటకవుల రచనలో రూపొందిన శ్రీకృష్ణరాయబారం పద్య పౌరాణిక నాటకంలో శ్రీకృష్ణుడుగా రామాచారి, దుర్యోధనుడు నాగేశ్వరరావు, కర్ణుడు మల్లాది వెంకటరమణ, వికర్ణ మూర్తి, విదుర వెంకటసుబ్బారావు, ధృతరాష్ట్రుడు నర్సింగ, భీష్మ వెంకటేశ్వర్లు, ద్రోణ రామ్మోహనరావు, అశ్వద్ధామ శ్రీనివాసరావు, గాంధారిగా సావిత్రిలు తమ తమ పాత్రల్లో అద్భుతంగా నటించి మెప్పించి ఆహుతుల, అతిథుల ప్రశంసలందుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ అతిథులు పొత్తూరి గోపాలకృష్ణమూర్తి, బి.టి.ప్రసాద్, వి.వీరేంద్ర తదితరులు రెండు నాటకాలల్లోని నటీనటులను ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు.

ఆత్మగౌరవ భవనాలను ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి : మాజీ డిజిపి పూర్ణచందర్‌రావు

సమావేశంలో మాజీడిజిపి పూర్ణచందర్‌రావు, గుండ్లపల్లి శ్రీనుముదిరాజ్, విఠల్, కుండెవెంకటేష్ కురుమ తదితరులు

హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త: బిసిలు అవగాహణతో ముందువచ్చి రాజ్యాధికారం చేపట్టాలని మాజీ డిజిపి పిలుపునిచ్చారు. అల్పసంఖ్యాక కులాల వ్యక్తులు రాజకీయాలను శాసిస్తుంటే అత్యధిక జనాభ ఉన్న బీసీలు పాలితులుగా కొనసాగడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీల ఆత్మగౌరవ పోరాట సమితి అధ్వర్యంలో శనివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించగా ముదిరాజ్ జేఏసీ కన్వీనర్ గుండ్ల పల్లి శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షత వహించారు. దీనికి పూర్ణచందర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బిసి కులాలన్నింటికి ఒకే ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రభుత్వమే కులసంఘాల ఆత్మగౌరవ భవనాలు కట్టించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో పదవులు పొందేందుకే అల్పసంఖ్యాక కులాల నాయకులు అధిక జనాబా కలిగిన బిసిలకు ఆత్మగౌరవ భవనాలు ఇచ్చారన్న విషయాన్ని విస్మరించారాదన్నారు. ఒకే కులంలో రెండేసి వర్గాలను ఏర్పాటు చేసి తమలో తమకే గొడవలు సృష్టించే విధంగా పావులుకదిపి వారు మాత్రం అధికారం చేపడుతున్నారని ఆరోపించారు. బిసిలు ఐక్యమత్యంతో ముందుకు వచ్చి రాజ్యాధికారం చేపట్టాలని సూచించారు. ఎంబీసీ మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని బీసీ కులాలకు ఒకే ట్రస్టుగా ఏర్పాటు చేసి ఆత్మగౌరవ భవనాలను ప్రభుత్వమే నిర్మించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విఠల్ మాట్లాడుతూ బీసీలు కులానికి ఒకరులాగా కాకుండా ఐఖ్యపోరాటాల ద్వారానే తమ లక్ష్యాలు సాదించుకోవాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికను అమలు చేసి ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రముఖ న్యాయవాది అలేఖ్య రాథోడ్ మాట్లాడుతూ పాలకులు ఎస్సీ ఎస్టీలను విడదీసి పబ్బంగడుపుకున్నట్లే బీసీలను సైతం విడదీశారన్నారు. ఎస్సీ ఎస్టీ, బీసీలు సమైఖ్యంగా ఉద్యమించి అగ్రకుల పెత్తందారల నుండి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సమావేశంలో కురుమ జేఏసీ నేత కుండె వెంకటేష్ కురుమ, లక్ష్మనారాయణ ముదిరాజ్, శివ ముదిరాజ్, రఘునాథ్, అల్లాదుర్గం సురేష్ ముదిరాజ్, జస్వంత్ నాయి, కుమ్మరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పురాతన జ్ఞానంతోనే సమర్థవంతమైన నాయకత్వం : ప్రొఫెసర్ సిద్ధార్థ్ సింగ్

నవ నలందా మహావిహార్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సిద్ధార్థ్ సింగ్ ను సత్కరిస్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విద్యాసంస్థన సీఈఓ ప్రొఫెసర్ లింబాద్రి

చిక్కడపల్లి మార్చి 28 (ప్రభాతవార్త) : నేటి తరం నాయకులు పురాతన భారతీయ తత్వశాస్త్రం నుంచి స్ఫూర్తి పొంది, శాంతియుత మార్గంలో పయనించాలని నవ నలందా మహావిహార్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సిద్ధార్థ్ సింగ్ పిలుపునిచ్చారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళాశాల ఆధ్వర్యంలో "భవిష్యత్ నేతృత్వాన్ని పెంపొందించడం" అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సిద్ధార్థ్ సింగ్ మాట్లాడుతూ రెండో ప్రపంచ యుద్ధం వంటి ఘర్షణల వల్ల కలిగిన నష్టాలను వివరిస్తూ, వర్తమాన ప్రపంచానికి శాంతి ఎంతో అవసరమని ప్రొఫెసర్ సింగ్ పేర్కొన్నారు. మహావీరుడు, బుద్ధుడు మరియు ఉపనిషత్తుల బోధనలను ఉటంకిస్తూ.. ధైర్యం, దాతృత్వం, స్థిరమైన శాంతికి కట్టుబడి ఉండటమే నిజమైన నాయకత్వ లక్షణాలని వివరించారు. విక్రమ్ సారాభాయ్, ఏపీజే అబ్దుల్ కలాం, మన్మోహన్ సింగ్ వంటి మహానుభావుల దూరదృష్టిని, వారి నాయకత్వ పటిమను ఈ సందర్భంగా ప్రస్తావించారు. వివిధ సంస్థల నుంచి హాజరైన సీఈవోలు, డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు అడిగిన సందేహాలకు ప్రొఫెసర్ సింగ్ విశ్లేషణాత్మక సమాధానాలిచ్చారు. భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళాశాల చూపుతున్న చొరవను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యా సంస్థల

అంబేద్కర్ వర్సిటీ విద్యార్థులకు ఉద్యోగ, నైపుణ్య కోర్సులపై అవగాహన

జూబ్లీహిల్స్, మార్చి 28, ప్రభాతవార్త: డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి కోర్సులు–నైపుణ్యాలపై ఆదివారం అన్ని అధ్యయన కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు కార్పోరేట్ సంస్థలలో ఉద్యోగాలు పొందడానికి అవసరమైన నైపుణ్యం అందివ్వడానికి టీసీఎస్ ఆయాన్, వీ హబ్, ఆర్ఎఎస్‌సిఐ, ఎస్ఆర్‌టీఆర్‌ఐ తదితర సంస్థలతో ప్రత్యేక కోర్సులు ప్రారంభించినట్లు తెలిపారు. డిగ్రీతో పాటు వీటిని అదనంగా ఎంచుకోవాలని, వాటికి సంబంధించి అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. టీసీఎస్ ఆయాన్ వారితో పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలు, కంప్యూటర్ స్కిల్స్, ఇంగ్లీషు భాషా నైపుణ్యాలు, ఐటీ నైపుణ్యాలు (బీఏ, బీకాం, బీఎస్సీ) మొదటి, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు అవకాశం ఉందన్నారు. అదేవిధంగా రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ తో ప్రాథమిక కంప్యూటర్ నైపుణ్యాలు, మొబైల్ మరమ్మత్తు, సౌరశక్తి, సీసీ కెమెరాల మేనేజ్మెంట్ తదితర కోర్సులు, మహిళల కోసం బ్యూటీషియన్ కోర్సులు, ఎంబ్రాయిడరీ కోర్సులు ఉన్నాయన్నారు. వీ హబ్ సహకారంతో విద్యార్థినులను మహిళా పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలు జంట నగరాలతో పాటు అన్ని అధ్యయన కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని, విద్యార్థులు అవగాహన కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌లో, లేదా సమీపంలోని అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించాలని, లేదా 040 23680333/555లో సంప్రదించాలని సూచించారు.

జివిఎన్ రాజుకు కళారత్న పురస్కారం.. త్యాగరాయ గానసభలో ఘన సన్మానం

జి.వి.ఎన్. రాజు ను సత్కరిస్తున్న మాజీ న్యాయమూర్తి జస్టిస్ కాశీ విశ్వేశ్వరరావు

చిక్కడపల్లి మార్చి 28 (ప్రభాతవార్త) : మిమిక్రీ, వెంట్రిలాక్విజం రంగాల్లో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన సీనియర్ కళాకారుడు, మిమిక్రీ ఆర్టిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.వి.ఎన్. రాజుకు అరుదైన గౌరవం దక్కింది. ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక ఖికళారత్నఖి పురస్కారాన్ని అందుకున్న ఆయనను శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ఘనంగా సత్కరించారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సభలో జి.వి.ఎన్. రాజు కళా ప్రస్థానాన్ని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ న్యాయమూర్తి జస్టిస్ కాశీ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాలుగా నిరంతరాయంగా కళా సేవలో తరిస్తున్న రాజుకు ఈ అవార్డు దక్కడం సముచితమని పేర్కొన్నారు. ఖివందే భారత్ఖి చిత్ర దర్శకులు మల్లం రమేష్ మాట్లాడుతూ, కళాకారులకు జి.వి.ఎన్. రాజు ఒక స్ఫూర్తి ప్రదాత అని ప్రశంసించారు. గత 40 ఏళ్లుగా మిమిక్రీ, వెంట్రిలాక్విజం ప్రక్రియల్లో విశేష కృషి చేస్తున్న రాజు, దేశవిదేశాల్లో దాదాపు 6 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చి తెలుగు కళా వైభవాన్ని చాటారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సి.సి.ఆర్.టి లో అతిథి అధ్యాపకులుగా పనిచేస్తూ వేలాది మంది ఉపాధ్యాయులకు పప్పెట్రీ కోర్సులో శిక్షణనివ్వడం ఆయన బహుముఖ ప్రజ్ఞకు నిదర్శనం. తెలుగు విశ్వవిద్యాలయం ద్వారా మరియు వ్యక్తిగతంగా ఎంతో మందికి శిక్షణనిస్తూ, వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా కూడా సేవలందిస్తున్నారు. మిమిక్రీ దిగ్గజం పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్ సతీమణి నేరెళ్ళ శోభమ్మ ఒక ప్రకటనలో రాజును ప్రత్యేకంగా అభినందించారు. తన భర్త అడుగుజాడల్లో నడుస్తూ మిమిక్రీ రంగాన్ని ముందుకు తీసుకెళ్తున్న రాజుకు ఈ పురస్కారం రావడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సాంస్కృతిక ప్రముఖులు, కళాకారులు పాల్గొని ఆయనను ఘనంగా సత్కరించారు.

చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకండి : డీఎంసీ జ్యోతి

బౌద్ధనగర్ అండర్ పాస్‌వద్ద చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

సికింద్రాబాద్, మార్చి 28 ప్రభాతవార్త: ఖాలీ వాటర్ బాటిల్స్, ఇతర పనికి రాని వస్తువులను ఫ్లైఓవర్‌లపై పడేయొద్దని జీహెచ్ఎంసీ తార్నాక సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎంఎస్ఆర్ జ్యోతి కోరారు. వాహనదారులు, పాదచారులు ప్లాస్టిక్ వస్తువులు, ఇతర వస్తువులను రోడ్డు ఒవర్ బ్రిడ్జిలపై వేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. శనివారం సర్కిల్ పరిధిలోని ఫ్లైఓబర్‌లు, ఫుట్ఓవర్ బ్రిడ్జిలు, రోడ్ అండర్ పాస్‌ల వద్ద ఉన్న చెత్తచెదారం డీఎంసీ ఆధ్వర్యంలో సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ పనికి రాని వస్తువులను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల పరిసరాలు పాడవడమే కాకుండా ప్రమాదాలకు కారణమవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఈ నాగమణి, ప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో కోటి రామ నామాల రికార్డు



చిక్కడపల్లి మార్చి 28 (ప్రభాతవార్త) : ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో శ్రీరామ నవమి కల్యాణ మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఏఎస్ బి ఎల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ వేడుకకు నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేడుక లో భాగంగా ప్రముఖ నేపథ్య గాయని సునీత తన మధుర గానంతో భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తారు. అనంతరం ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు, రామాయణ ఘట్టాల నాటక ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఒక కోటికి పైగా రామ నామాలను లిఖించి, ఒక అద్భుతమైన రికార్డు సృష్టించే దిశగా భక్తులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

సాహితీలోకంలో కమలాకర భారతి కృషి అజరామరం

పురస్కారాల స్వీకర్తలతో జయరాములు, ఉదయవర్లు, వెంకటదాసు, కమలాకరశర్మ, కృష్ణక్క, భారతి తదితర అతిథులు

నాంపల్లి, మార్చి 28 ప్రభాతవార్త : కమలాకర ఛారిటబుల్ ట్రస్టు, కమలాకర లలితకళా భారతి సాహిత్య, సామాజిక సాంస్కృతిక, ఆధ్యాత్మిక సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కమలాకర భారతి కమలాకర్ సాహితీలోకంలో చేస్తున్న కృషి అజరామరం అద్భుతమని ప్రముఖులన్నారు. శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలో జరిగిన నెలనెలా సాహిత్య పరిమళాలు కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ అతిథులు డా. బ్రాహ్మణపల్లి జయరాములు, టి.ఉదయవర్లు, ఆచార్య సాగి కమలాకరశర్మ, డా. కె.వి. కృష్ణకుమారి, పెద్దూరి వెంకటదాసు, భారతి తదితరులు ప్రముఖ ప్రవచకర్త బ్రహ్మశ్రీ మల్లాది వెంకట రామనాథశర్మ, ఘనాపాటి సందుగుల రాఘవచార్యులు, సమాజసేవకుడు ఎ.యాదగిరిలను ఘనంగా సత్కరించి శ్రీపరాభవనామ సంవత్సర ఉగాది పురస్కారాలను ప్రదానంచేసి శుభాభినం దనలు తెలిపారు. సభకుముందు ప్రముఖ కవులు, కవయిత్రులు శైలజామిత్ర, డా. జల్లి విద్యాధరరావు, మౌనశ్రీమాలిక్, రఘువీర్‌ప్రతాప్, డా. చీదెళ్ల సీతాలక్ష్మి, రాధాకుసుమ, భానుప్రకాష్, రోహిణి, దశరాధరామయ్య, మహేశ్వరి, శశిబాల, అన్నపూర్ణ, స్వామతి శ్రీపాద తదితరుల ఉగాది, శ్రీరామనవమి కవిసమ్మేళనం ఎంతో ఆసక్తికరంగా జరిగి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.

సిఎం సభకు భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

సిఎంకు పుష్పగుచ్చాలిచ్చి ఆహ్వానిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి.

నార్సింగి, మార్చి 28 ప్రభాతవార్త : మూసీ ప్రాజెక్టులో భాగంగా శనివారం మంచిరేవులలో సీఎం రేవంత్‌రెడ్డి ఓంకారేశ్వరాలయంకు భూమిపూజ చేశారు. ఈ వేడుకకు గండిపేట మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరళి వెళ్లారు. 1400.ఏళ్ల చరిత్ర కలిగిన మచిలేశ్వరాలయంను 8.ఎకరాల్లో రూ.700.కోట్లతో పునర్ నిర్మించే పనులను వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య సీఎం శంఖుస్థాపన చేశారు. ఇంత భారీ ప్రాజెక్టు మంచిరేవులలోని చారిత్రక మచిలేశ్వరాలయంలో జరుగడం మాకు సంతోషంను కలిగిస్తుందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఈ ఆలయం నిర్మాణం పూర్తి అయితే ఈ ప్రాంతం ఆధ్యాత్మిక కేంద్రంగా పరిఢవిల్లుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డిలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుక విజయవంతంగా పూర్తి అయ్యేందుకు స్థానిక కాంగ్రెస్ నాయకులు క్యాతం అశోక్ యాదవ్, లంకల పాపిరెడ్డి, మేకల ప్రవీణ్ యాదవ్ తదితరులు మూడు రోజులుగా కృషి చేశారు. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, సహకార సంఘం చైర్మన్ రాందాస్, సీనియర్ నేతలు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, కొండకళ్ల రామ కృష్ణారెడ్డి, జి.వెంకటేష్ యాదవ్, రామేశ్వరం నర్సింహ్మా, పి. కృష్ణారెడ్డి, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, మాజీ కార్పోరేటర్ సాగర్‌గౌడ్, నాయకులు నవీన్, ఉషారాణి, అమరేందర్‌రెడ్డి, సురేష్‌గౌడ్, ఓంప్రకాశ్‌రెడ్డి, పత్తి శ్రీకాంత్, క్యాతం పాపయ్య యాదవ్, వినోద్, రాము, పొన్న రమేష్, తలారి ప్రేమ్, బి.శ్రీనివాస్ తదితరులు సీఎం సభకు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

ప్రోటోకాల్ పాటించలేదని పోలీసులతో వాగ్వాదం

- బిసిలు, దళితులను అవమానించారన్న జ్ఞానేశ్వర్ ముదిరాజ్

నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డితో వాగ్వాదం చేస్తున్న రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్.

నార్సింగి, మార్చి 28 ప్రభాతవార్త : గండిపేట మండలం మంచిరేవుల వద్ద శనివారం జరిగిన ఓంకారేశ్వర ఆలయ భూమిపూజ కార్యక్రమంలో పోలీసు అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని, బిసి, దళిత జాతికి చెందిన నాయకులను అవమానించారని రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమ నిర్వాహకులు, నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డితో జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రోటోకాల్ విషయంపై వాగ్వాదం చేశారు. పోలీసులు, పలువురు కాంగ్రెస్ నాయకుల తీరుతో బిసి, దళిత నాయకులమంతా తీవ్రంగా బాధపడ్డామన్నారు. ఓవైపు సీఎం రేవంత్‌రెడ్డి సబ్బండ వర్గాల సంక్షేమాభివృద్ధికి పెద్దపీత వేస్తూ, బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ నాయకులను రాజకీయంలో ఎదుగాలని ప్రోత్సహిస్తుంటే పోలీసులు అత్యుత్సాహంతో మమ్మల్ని అవమానించారని జ్ఞానేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి కార్పోరేషన్ చైర్మన్‌గా ఉన్న నాకు ఇతర దళిత నేతలకు కనీసం సీఎంను కలిసే అవకాశం ఇవ్వలేదని, సభా వేదికపైకి వెళ్లేందుకు అనుమతివ్వకుండా సాధారణ గ్యాలరీలో కూర్చోబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పోలీసు అధికారుల తీరును సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. దశాబ్దాల కాలంగా మేమంతా కాంగ్రెస్ జెండాలు మోస్తూ, ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల చేత ఓట్లు వేయిస్తేనే కాంగ్రెస్ పార్టీ పదేళ్ల తరువాత అధికారంలోకి వచ్చిందని, అలాంటి మమ్మల్ని మా పార్టీ అధికాకంలో ఉండగా, మా సీఎం కార్యక్రమంలోనే అవమానించడం చాలా బాధాకరంగా ఉందని జ్ఞానేశ్వర్ వాపోయారు. మూడు రోజులుగా సీఎం సభను విజయవంతం చేయాలని తామంతా కష్టపడ్డ మమ్మల్ని సభా వేదికపైకి వెళ్లకుండా అడ్డుకొని అవమానించారని మాజీ వైస్ ఎంపిపి పాపిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామంలోని ప్రజలు రాకపోతే సీఎం సభలో కుర్చీలన్నీ ఖాళీగా కనిపించేవని, కష్టపడ్డ వారికి గుర్తింపు దక్కకుండా పోలీసులు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి స్పందిస్తూ ప్రోటోకాల్ విషయంలో కొంత గందరగోళం జరిగిందని, సీనియర్లను సభా వేదికపైకి అనుమతించాలని పోలీసు ఉన్నతాధికారులకు సూచన చేసినా స్పందించలేదని బాధను వ్యక్తం చేశారు.

బంజారాహిల్స్‌లో నటి నమ్రతా, శిరోద్కర్ సందడి

కార్యక్రమంలో పాల్గొన్న నటి నమ్రతా శిరోద్కర్, శ్రీదేవి చౌదరి తదితరులు.

జూబ్లీహిల్స్, మార్చి 28, ప్రభాతవార్త: సినీనటి నమ్రతా శిరోద్కర్ శనివారం జూబ్లీహిల్స్‌లో సందడి చేశారు. బంజారాహిల్స్‌లో క్రియేటివ్ డైరెక్టర్ సాన్యా ధీర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'దివాని' స్టోర్‌ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముక నటి, నిర్మాత శ్రీదేవి చౌదరి, కంటెంట్ క్రియేటర్, ఇన్ఫ్లుయన్సర్ దివ్య బొప్పన, ప్రముక సోషలైట్ 'మెఘా' సుధారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నమ్రతా శిరోద్కర్ మాట్లాడుతూ నవాబుల వారసత్వం నుంచి ప్రేరణ పొందిన దుస్తులు ఇక్కడ ఎంతో ఆకర్షణీయంగా ఉన్నట్లు తెలిపారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నయ్య



జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ కమిటీకి సన్మానం

జూబ్లీహిల్స్, మార్చి 28, ప్రభాతవార్త: మల్కాజ్‌గిరి జిల్లా కోర్టులో న్యాయవాదుల సమస్యలతో పాటు కోర్టుల భవన సముదాయం, జూనియర్ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి. రత్నయ్య తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన కమిటీకి అడ్వకేట్ అజయ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు ప్రసన్నకుమారి, ప్రధాన కార్యదర్శి ఎస్. దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రత్నయ్య మాట్లాడుతూ ప్రజలకు లీగల్ సమస్యలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎం. హరికృష్ణ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరి బీఎన్. పవన్‌కుమార్‌తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

సంఘ సేవకులు ఠాకూర్ జగత్ సింగ్‌కు నివాళులు

జగత్ సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న ముత్యాల భాస్కర్ తదితరులు.

కార్వాన్, మార్చి 28 (ప్రభాతవార్త) ప్రముఖ సంఘ సేవకులు, వ్యాపారవేత్త, కార్వాన్ మహంకాళి ఆలయ ఛైర్మెన్ దివంగత ఠాకూర్ జగత్ సింగ్ జయంతి వేడుకలు అయన కుమారులు లఖన్ సింగ్, సంజయ్ సింగ్ లు భక్తి శ్రద్ధలతో అయన చిత్రపటానికి పులా మాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, నివాళులు అర్పించి, పేదలకు మహా అన్న దానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ కార్వాన్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పోరేటర్ ముత్యాల భాస్కర్ పాల్గొని అయన చిత్రపటానికి పుల మాల వేసి ఘన నివాళులు ఆర్పించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడు తూ.. ఆయనకు అండగా నిలబడిన కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకునేవాడని, తన దగ్గర ఉండి అన్ని విధాలుగా లబ్ధి పొందిన వారు ఆయనను స్మరించుకొంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘసేవకులు నామని రాజు, దిలీప్ పాల్గొన్నారు.

వీరమనోహర్‌కు రసరంజని యువపురస్కారంతో సత్కరిస్తున్న కొండలరావు, రమణాచారి, మూర్తి, సాయిమాధవ్, జయదేవ, సంస్థ కార్యవర్గ సభ్యులు

ప్రేమించిన యువకుడితో 14 ఏళ్ల బాలిక అదృశ్యం

జూబ్లీహిల్స్, మార్చి 28, ప్రభాతవార్త: ప్రేమించిన యువకుడితో 14 ఏళ్ల బాలిక అదృశ్యమైన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బోరబండ ప్రాంతానికి చెందిన ఒక బాలిక(14) జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 25లోని ఓ ఇంట్లో కేర్ టేకర్‌గా పని చేస్తున్నది. కొంతకాలంగా అంజు (25) అనే యువకుడి ఆ బాలికతో పరిచయం పెంచుకొన్నాడు. ఈ క్రమంలోనే శనివారం తెల్లవారుజామున పనిచేస్తున్న ఇంటి యజమానురాలి కళ్ళు కప్పి గోడ దూకి వెళ్లింది. బాలిక కనిపించకపోవడంతో యజమానురాలు బాలిక తల్లికి సమాచారం ఇవ్వగా అంజుపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం విక్రయించిన ముగ్గురిపై కేసు నమోదు

జూబ్లీహిల్స్, మార్చి 28, ప్రభాతవార్త: శ్రీరామనవమి సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన డ్రై డేను ఉల్లంఘిస్తూ జూబ్లీహిల్స్ పరిధిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గురుబ్రహ్మనగర్ ప్రాంతంలో నిర్వహించిన వేర్వేరుఉ తనిఖీల్లో ముగ్గురు వ్యక్తులు పోలీసులకు చిక్కారు. మొదటి ఘటనలో లక్ష్మణ్ కిరాణా షాప్‌లో పాత్లవత్ లక్ష్మణ్ (38) అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకుని 9.72 లీటర్ల మద్యం సీజ్ చేశారు. మరో దాడిలో పత్లావత్ రవి నాయక్ (39), అంఘోత్ కృష్ణ(41)లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 124 మద్యం బాటిళ్లు (22.32 లీటర్లు) స్వాధీనం చేసుకున్నారు. సమీప వైన్ షాపుల నుంచి మద్యం తెచ్చి, లేబుళ్లు తొలగించి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మొత్తం 32 లీటర్లకు పైగా మద్యం పట్టుబడినట్లు తెలిపారు. ఈ ఘటనలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యువకుడు ఆత్మహత్య..కుళ్లిపోయిన మృతదేహం

అత్తాపూర్ మార్చి28, ప్రభాతవార్త : రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ కళాశాలోని నిర్మానుష్య ప్రాంతంలో గుర్తు తెలియని యువకుడు చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందిన ఘటన కలకలం రేపింది. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని వివరాలు సేకరించారు. మృతుడు వయస్సు 40 సంవత్సరాలు ఉంటుందని ఆత్మహత్యకు పాల్పడి చాలా రోజుల అయ్యిందని మృతదేహం కుళ్లిపోయిన ఉందని పేర్కొన్నారు. మృతుడి గుర్తింపు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి, ఇది ఆత్మహత్యా లేదా అనుమానాస్పద మరణమా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

గుండెపోటుతో ట్రైనీ శాస్త్రవేత్త మృతి

అత్తాపూర్ మార్చి28, ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నార్మ్‌లో విషాదం చోటుచేసుకుంది. గుండెపోటుతో సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయ్ మృతి చెందాడు. బీహార్ నుండి హైదరాబాద వచ్చిన అనిల్ కుమార్ నార్మ్ లో ట్రైనింగ్ పొందుతున్నాడు. శుక్రవారం రాత్రి అనిల్ కుమార్ భోజనం చేస్తుండగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. దీంతో వెంటనే ఆస్పత్రికి తరలించిన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవికరించారు. అయింతే గత ఆదివారం భోజనం చేస్తూ గుండె పోటు తో దామోదర్ రెడ్డి అనే సైన్సిస్ట్ మృతి చెందాడని అది మరిచిపోకనముందే మరో ఘటన జరగడంతో ఉద్యోగులు విషాదంలో మునిగిపోయారు.

బిఆర్ఎస్ సర్పంచులపై మంత్రి వివక్ష

సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు భూక్య కృష్ణనాయక్, బిఆర్ఎస్ సర్పంచ్‌లు

అక్కన్నపేట, మార్చి 28, ప్రభాతవార్త

హుస్నాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులపై మంత్రి పొన్నం ప్రభాకర్ వివక్షత చూపుతున్నారని అక్కన్నపేట మండలానికి చెందిన పలువురు సర్పంచులు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈజీఎస్ పనుల కింద సీసీ రోడ్ల మంజూరు విషయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు ఉన్న గ్రామాలకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తున్నారని, అక్కన్నపేట మండలంలోని మైసమ్మ వాగుతండా, జనగామ, కట్కూరు, కపూర్ నాయక్ తండా, గోవర్ధనగిరి గ్రామాలకు ఇప్పటివరకు సీసీ రోడ్లు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామాలలోనూ ఈజీఎస్ పనులు కొనసాగుతున్నప్పటికీ అభివృద్ధి పనులు ఇవ్వక పోవడం అన్యాయమని, ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల ఓట్లతో తామూ సర్పంచులుగా ఎన్నికయ్యామని, తమ గ్రామాలకు అభివృద్ధి రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రేగొండ, మల్చేరు తండా గ్రామాలకు సీసీ రోడ్లు మంజూరు చేసి నప్పటికీ బిల్లులు జనరేట్ చేసే విషయంలో అధి కారులు ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. వెంటనే తమ గ్రామాలకూ సీసీ రోడ్లు మంజూరు చేయాలని సర్పంచులు డిమాండ్ చేశారు. అలా చేయకపోతే వెయ్యి మందితో కలిసి హుస్నాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధి విషయంలో రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అన్ని గ్రామాలకు సమానంగా నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు భూక్య కృష్ణ నాయక్ (మైసమ్మ వాగు తండా), జనగామ గ్రామ సర్పంచ్ బొడ్డు ఈశ్వర్, రేగొండ సర్పంచ్ వనేష్, మల్చేరు తండా సర్పంచ్ మహేందర్ నాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణనాయక్

బండి సంజయ్‌కి వినతిపత్రం అందిస్తున్న బిఆర్ఎస్ కౌన్సిలర్లు

హుస్నాబాద్ అభివృద్ధికి సహకరించాలి

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కలిసిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు

హుస్నాబాద్ రూరల్, మార్చి 28, ప్రభాతవార్త : పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు గాదపాక రవీందర్, బొల్లి శ్రీనివాస్ గడిపె సంపత్, వాల సుప్రజనవీన్‌రావు శనివారం కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కరీంనగర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై చర్చించి కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని కోరారు. ఇందుకు మంత్రి బండి సంజయ్ సమస్యలను పరిశీలించి సాధ్యమైనంత మేరకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రిని బిఆర్ఎస్ కౌన్సిలర్లు శాలువాతో సత్కరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్‌తో పాటు తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనిలో అవకతవకలు.. విచారణ చేయాలి

సముద్రాలలో నిర్మించిన సీసీరోడ్డు దృశ్యం

కోహెడ, మార్చి 29, ప్రభాతవార్త : కోహెడ మండలం పెద్ద సముద్రాల గ్రామంలో ఇటీవల ప్రారంభించిన సీసీ రోడ్డు నిర్మాణంలో అవకతవకలు జరుగుతున్నాయని గ్రామానికి చెందిన ఆరే శ్రీనివాస్ శనివారం హుస్నాబాద్ పంచాయతీరాజ్ డీఈకి ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఎక్కువ భాగంలో రోడ్డును నిర్మించినప్పటికీ, ఒక ఇంటి వద్ద అసలు లైన్‌ను మార్చి కాంపౌండ్‌వాల్ పునాది మీదుగా రోడ్డును పోశారని ఫిర్యాదులో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది టెక్నికల్ డిజైన్‌కు విరుద్ధంగా ఉండటమే కాకుండా, ఒక వ్యక్తికి అనుకూలంగా పనిచేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. అలాగే రోడ్డును నాణ్యత లేకుండా నాసిరకం ఇసుక (మట్టి), తక్కువ స్థాయి సిమెంట్‌తో నిర్మిస్తున్నారని, కింద సరైన కవరింగ్ లేకుండా పనులు జరుపుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల రోడ్డు త్వరగా దెబ్బతినే అవకాశం ఉండటంతోపాటు ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. గ్రామానికి మంజూరైన సుమారు 24 లక్షల రూపాయల సీసీ రోడ్డు పనుల్లో పూర్తిగా పనిచేయకుండా, సగం మాత్రమే నిర్మించి మిగతా పనిని వదిలివేస్తున్నారని కాంట్రాక్టర్, సర్పంచ్ పాలకవర్గంపై ఆరోపణలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే ఫీల్డ్ ఇన్స్పెక్షన్ నిర్వహించి, సీసీ రోడ్డు పనులపై సమగ్ర విచారణ జరిపి, బిల్ చెల్లింపులను తాత్కాలికంగా నిలిపివేసి, బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు ఆరే శ్రీనివాస్ డిమాండ్‌చేశారు.

క్రికెట్ లీగ్ 2026లో చౌటకుంట జట్టు విజేత

విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

అక్కన్నపేట, మార్చి 29, ప్రభాతవార్త : మండలంలోని అంతకపేటలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లీగ్ 2026లో చౌటకుంట, అంతకపేట జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో చౌటకుంట జట్టు అద్భుతంగా ఆడుతూ విజేతగా నిలిచింది. అంతకపేట జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేత చౌటకుంట జట్టుకు రూ.20,000 నగదు బహుమతిని సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బానోత్ వెంకటేష్‌నాయక్ అందజేశారు. రన్నరప్ అంతకపేట జట్టుకు రూ.10,000 నగదు బహుమతిని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తిరుపతి నాయక్ అందించారు. ఈ కార్యక్రమంలో రైతు ఆత్మకమిటీ చైర్మన్ జంగంపల్లి ఐలయ్య, ఏఎంసీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శివయ్యతో పాటు మండల సర్పంచులు సృజన్ కుమార్, జాను నాయక్, ప్రమీల సోమా నాయక్, రాజు నాయక్, చిన్నా నాయక్, ఉప సర్పంచ్ రాజు నాయక్, నర్సిమా నాయక్ తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారులను అభినందించి, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

కుకునూరుపల్లిలో సంత వేలంపాట

వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

కొండపాక, మార్చి 28, ప్రభాతవార్త : కుకునూరుపల్లిలో నిర్వహించే కూరగాయల మార్కెట్(సంతను) శనివారం సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య అధ్వర్యంలో ఎంపిఒ సిరినేని నరసింహం సమక్షంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గం సభ్యుల ముందు వేలం పాట నిర్వహించారు. వేలం పాటలో పాల్గొన్న దాచారం కనకయ్య అత్యధికంగా వేలంపాట పాడి రూ॥ 2,6200 సంతను దక్కించుకున్నారు. అదే విధంగా గ్రామంలోని ప్రభుత్వ ఫంక్షన్ హాల్‌కు సైతం వేలం పాట పాడగా దానికి సరైన విధంగా వేలం పాట కొనసాగకపోవడంతో అ వేలం పాటను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు.

సర్కారు బడులను కాపాడుకోవడం మనందరి బాధ్యత

-మండల విద్యాధికారి సైదులు

జగదేవ్‌పూర్, మార్చి 28 (ప్రభాతవార్త): సర్కారు బడులను సమాజమే కాపాడుకోవడం మనందరి బాధ్యత అని జగదేవ్‌పూర్ మండల విద్యాధికారి సైదులు అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలకు సర్పంచ్ పోసానిపల్లి రాజు ఆధ్వర్యంలో కళింగా బ్రీడింగ్ ఫామ్ అధినేత కొత్త సురేందర్‌రెడ్డి 35 డ్యూయల్ డెస్క్ బెంచీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కొత్త సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ తాను ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నానని, సామాజిక బాధ్యతగా పేద విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలకు డ్యూయల్ డెస్క్‌లు అందజేసినట్లు తెలిపారు. సర్పంచ్ పోసానిపల్లి రాజు మాట్లాడుతూ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతులను కల్పించాలని నిర్ణయించుకొని సురేందర్‌రెడ్డిని అడుగగా వెంటనే స్పందించి బెంచీలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ధీకొండ శ్రీశైలం, ఉపాధ్యాయులు కిరణ్, సరిత, వర్గల్ ఎంపిపిఎస్ ఉపాధ్యాయుడు మల్లికార్జున్, ఉపసర్పంచ్ నాగరాజు, గ్రామ విద్యా కమిటీ అధ్యక్షులు కొంతం కృష్ణంరాజు, వార్డుసభ్యులు పోసాన్‌పల్లి కిష్టయ్య, నవనీతకుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు యాదగిరి, గ్రామస్తులు శ్రీశైలం, కొంతం లక్ష్మయ్య, యాదగిరి, కనకయ్య, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సత్కారం చేస్తున్న దృశ్యం

యాదవులు అన్ని రంగాల్లో ముందుకు రావాలి

అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీహరియాదవ్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లా కేంద్రంలోని శ్రీకృష్ణయాదవ ఫంక్షన్ హాల్‌లో అఖిల భారత యాదవ మహాసభ లీగల్ సెల్ అధ్యక్షులు చింతల మల్లేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇటీవల బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన యాదవ అడ్వకేట్లను అభినందించి ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోచబోయిన శ్రీహరియాదవ్ మాట్లాడుతూ యాదవులు అన్నిరంగాల్లో మరింత ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కాలంలో విద్యా, ఉద్యోగ, రాజకీయరంగాలల్లో యాదవులు రాణిస్తున్నారని తెలిపారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బార్ కౌన్సిల్ ఎన్నికల్లో చలకాని వెంకట్ యాదవ్, గోకుల్ రామారావులు కౌన్సిల్ మెంబర్లుగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక బారాసోసియేషన్‌లో పదుల సంఖ్యలో అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శులుగా, కార్యవర్గ సభ్యులుగా, వివిధ హోదాలలో యాదవులు పెద్దసంఖ్యలో ఎన్నుకోవడం జరిగిందన్నారు. యాదవులు అన్ని రంగాలలో ముందుకు సాగడానికి ఈ విజయాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట బార్ అసోసియేషన్‌లో నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి వర్దోలు సదానందం యాదవ్, లైబ్రరీ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన మామిండ్ల రాముయాదవ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎన్నికైన చెవుల రాములుయాదవ్‌లను అభినందించి మెమొంటోలు, పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మామిళ్ల ఐలయ్యయాదవ్, అఖిల భారత యాదవ మహాసభ, ఎంప్లాయిస్ సొసైటీ, యువజన విభాగం ప్రతినిధులు నూనె కుమార్‌యాదవ్, మల్లికార్జున్‌యాదవ్, రాజేశంయాదవ్, అనిల్‌కుమార్ యాదవ్, రాములుయాదవ్, రాజుయాదవ్, చంద్రశేఖర్ యాదవ్, మహేష్‌యాదవ్, తిరుపతియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మీర్జాపూర్‌లో మెగా వైద్య శిబిరం

హుస్నాబాద్ రూరల్, మార్చి 28, ప్రభాతవార్త : హుస్నాబాద్ మండలం మీర్జాపూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్‌లో భాగంగా శనివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌కు చెందిన సూపర్ స్పెషాలిటీ వైద్యులు, మీర్జాపూర్ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ శిబిరంలో ఆరు రకాల స్పెషాలిటీ వైద్య సేవలను అందించగా, గ్రామ పరిధిలోని సుమారు 180 మంది ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మీర్జాపూర్ గ్రామ సర్పంచ్ వేల్పుల సంపత్ కుమార్, మండల వైద్య అధికారి డా. శ్రీరామ్, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, వాలంటరీ వర్కర్లతో పాటు తదితరులు ఉన్నారు.

పేదలకు వరం సిఎంఆర్ఎఫ్

ఎంఎంసి చైర్మన్ విరుపాక శ్రీనివాస్‌రెడ్డి

కొండపాక, మార్చి 28 ప్రభాతవార్త : సిఎంఆర్ఎఫ్ పేదలకు వరమని ఉమ్మడి కొండపాక మండల మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం కుకునూరుపల్లి మండల పరిధిలోని రామచంద్రపూర్ గ్రామానికి చెందిన అనబోయిన వరలక్ష్మికి రూ॥ 57 వేల, కొండ బాల్‌నర్సుకు రూ॥ 55 వేల, మల్లం రజితకు రూ॥ 24 వేల, బండారి రాజుకు రూ॥ 15 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అయన అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్పోరేట్ అసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకున్నవారిని అప్పుల ఊబిలో కూరుకుపోకుండా కాపాడడానికి సిఎం అర్ఎఫ్ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆయన వెంట సంతోష్‌రెడ్డి, రెడ్డమైన రవీందర్, ప్రవీణ్, లక్ష్మణ్ పాల్గొన్నారు. అనంతరం పూరాత రాములవారి కోనేరును సందర్శించారు. కోనేరు పునర్‌నిర్మాణానికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుండి మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటనని అయన తెలిపారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన

మర్కుక్, మార్చి 28 (ప్రభాతవార్త):

గ్రామంలో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఇల్లు నిర్మించి ఇస్తామని స్థానిక సర్పంచ్ పత్తి నర్సింలుయాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో రాజబోయిన లక్ష్మి శ్రీశైలం దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసి సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింలు మాట్లాడుతూ దామరకుంటలో ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన ఇళ్లలో కొన్ని ప్రారంభం కాగా మరికొన్ని గృహ ప్రవేశాలు పూర్తయ్యాయని, లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు. విడతల వారీగా లబ్ధిదారులందరికీ నిధులు మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవి విజయ రమేష్, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ డిగ్రీ కళాశాలలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

నర్సాపూర్, మార్చి 28, ప్రభాతవార్త : నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం, ప్లేస్‌మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో ఎంఎస్ఎన్ ఫార్మా సంస్థకు సంబంధించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.హుస్సేన్ పర్యవేక్షణలో వైస్ ప్రిన్సిపాల్ సమీరా నజ్నీన్ ఆధ్వర్యంలో జరుగగా ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఔషధ పరిశ్రమలో ఉన్న ఉద్యోగ అవకాశాలు, అవసరమైన నైపుణ్యాలు, కెరీర్ అభివృద్ధి మార్గాలపై సమగ్ర అవగాహన కల్పించారు ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహణలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బి. శరత్ గారు కీలక పాత్ర పోషించారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో అధ్యాపకులు డా. ఆదెప్ప, డా. కె. రమేష్, ఎం.డి. ఖాజా ఆరిఫ్, రవికుమార్ లు పాల్గొని కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించారు. ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా, కనీసం 10 మంది విద్యార్థులు ఎంపికకాబోతున్నారని సంస్థ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగియగా, విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు

వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు

గుమ్మడిదల మార్చి 28 ప్రభాతవార్త : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో నెలకొన్న వీధిదీపాల సమస్య పరిష్కార దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. చాలాకాలంగా వీధుల్లో చీకటి కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఉపశమనం కలిగేలా పనులు ప్రారంభించారు. ఈ క్రమంలో 12 విద్యుత్ స్తంభాలకు కొత్తగా వీధి దీపాలను అమర్చేందుకు వైర్లు బిగించే పనులు శనివారం ప్రారంభమయ్యాయి. మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్‌గౌడ్, స్థానిక కౌన్సిలర్ ప్రమీల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. పనులను వారు ప్రత్యక్షంగా పరిశీలిస్తూ, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. స్థానికులు ఈ చర్యపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, సమస్యను త్వరగా పరిష్కరించేందుకు ముందుకొచ్చిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ రవీందర్, కౌన్సిలర్లు కత్తుల రమేష్, సురభి కుమార్ గౌడ్, శ్రీ చూర్ణం చక్రపాణి, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సరెడ్డి వెంకట్రాంరెడ్డి, శంకర్, ఆంజనేయులు, ఫయాజ్ పాల్గొన్నారు.

విష్ణు ఉన్నత పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

నర్సాపూర్ మార్చి 28, ప్రభాతవార్త : బివిఆర్ఐటిలోని విష్ణు ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో శనివారం యుకెజి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వారు సాధించిన విజయాలను, నైపుణ్యాలను గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహించి, పాఠశాల వార్షిక నివేదికను నివేదించడం జరిగింది. ఈకార్యక్రమంలో విద్యార్థులు నాటికలు, నృత్యాలు ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. ప్రతిబ చూపిన చిన్నారులకు అతిథుల, ప్రధానోపాధ్యాయుల సర్టిఫికెట్లు, బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బివిఆర్ఐటి కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్‌దూబె, వైపర్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, మేనేజర్ బాపిరాజు, ఏవో సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగజ్యోతి, వైస్ ప్రిన్సిపల్ విశ్వనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మర్కుక్, మార్చి 28 (ప్రభాతవార్త): మండల పరిధిలోని వర్దరాజ్‌పూర్ గ్రామానికి చెందిన బేజనమైన లక్ష్మి, సింగం చంద్రయ్య ప్రైవేట్ ఆసుపత్రుల ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను శనివారం మాజీ సర్పంచ్ ప్రవీణ్ లబ్ధిదారులకు అందజేశారు. లక్ష్మికి రూ.13,500, సింగం చంద్రయ్యకు రూ.27వేలు చెక్కులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు స్వామి, జాంగీర్, బిఆర్ఎస్ నాయకులు చంద్రయ్య, బాలమణి, సాయిబాబా, రాజు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

-దేవి రవీందర్, బెండె మధు

గజ్వేల్, మార్చి 28 (ప్రభాతవార్త): గజ్వేల్ నియోజకవర్గంలోని రైతులకు 18 గంటల నిరంతరాయమైన నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కో-ఆర్డినేటర్ దేవి రవీందర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరాలు డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించారని తెలిపారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న చోట ఒక రకంగా, అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న చోట మరో రకంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారని అన్నారు. హనుమకొండలో 17 గంటలు, హుస్నాబాద్‌లో 18 గంటలు, చొప్పదండిలో 16 గంటల విద్యుత్ సరఫరా చేస్తుంటే గజ్వేల్ నియోజకవర్గంలో 12 గంటలు మాత్రమే సరఫరా చేస్తున్నట్లు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను, రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో 18 గంటల విద్యుత్ సరఫరా చేయకుంటే రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంగిశెట్టి రవీందర్, కళ్యాణ్‌కార్ నర్సింగరావు, గొడుగు స్వామి, బొగ్గుల సురేష్, గోలి సంతోష్, వెంకటేశం, బాలు తదితరులు పాల్గొన్నారు.

దొంగల బారినుంచి రైతులను కాపాడాలి

బిజెపి నేతలు కాయిత అరుణ్‌రెడ్డి, కవ్వ వేణుగోపాల్‌రెడ్డి

హుస్నాబాద్ రూరల్, మార్చి 28, ప్రభాతవార్త

పట్టణంతోపాటు పరిసర గ్రామాల్లో ఇటీవల రైతుల మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైర్లు, ఫ్యూజులు దొంగిలిస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని, దీనివల్ల రైతులు వేలాదిరూపాయల నష్టాన్ని చవిచూస్తున్నారని భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి కాయిత అరుణ్‌రెడ్డి, భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇన్ చార్జ్ కవ్వ వేణుగోపాల్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. హుస్నాబాద్‌తో పాటు చుట్టుపక్కల ఉన్న గాంధీ నగర్, పొట్లపల్లి, మడద రాములపల్లి, నాగారం, పోతారం తదితర గ్రామాల్లో కూడా ఇటువంటి చోరీలు ఎక్కువవుతున్నాయని, రైతుల పొలాల్లోని మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం చేసి కాపర్ వైర్లు ఎత్తుకెళ్తున్నారన్నారు. ఈసమస్యను అరికట్టాలంటే గ్రామాల్లో, పట్టణ పరిధిలో సీసీ కెమెరాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచులు, స్థానిక ప్రజలను భాగస్వామ్యంచేస్తూ గ్రామాల వారీగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే దొంగలను గుర్తించి పట్టుకోవడం సులభమవుతుందన్నారు. గత ప్రభుత్వ కాలంలో సుమారు 80 లక్షల రూపాయలతో హుస్నాబాద్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ, సరైన నిర్వహణ లేకపోవడంతో అవి ప్రస్తుతం పనిచేయకుండా దిష్టిబొమ్మలుగా మారిపోయాయన్నారు. దీనిని ఆసరాగా చేసుకుని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారు రైతుల పొలాలు, బస్టాండ్ ప్రాంతాల్లో దొంగతనాలు చేస్తున్నారని విమర్శించారు. ఇటీవల అనేక మంది రైతుల మోటార్లు, కాపర్ వైర్లు, ఫ్యూజులు దొంగిలించబడటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఒకవైపు పంటలకు గిట్టుబాటు ధరలేక ఇబ్బందులు పడుతున్న రైతులు, మరోవైపు మోటార్ల చోరీవల్ల భారీ నష్టాలు చవిచూస్తున్నారని తెలిపారు. కావున రైతులను దొంగల బారి నుండి కాపాడేందుకు పోలీస్ శాఖ పటిష్ట నిఘా ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలను పునరుద్ధరించి కొత్తగా కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని పోలీస్ అధికారులను వారు కోరారు.

మాట్లాడుతున్న అరుణ్‌రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి

బార్ అసోసియేషన్ అధ్యక్షులను సన్మానిస్తున్న న్యాయవాదులు

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి

జహీరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త: జహీరాద్ కోర్టు న్యాయవాదుల బార అసోసియేషన్ అధ్యక్షులుగా జి శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికయ్యారు. శనివారం కోర్టులో బార్ అసోసియేషన్ ఎన్నికల్లో జి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యర్థి ఎం పాండురంగారెడ్డిపై 19 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఎన్నికల్లో 78 మంది ఓటర్లలో 75 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా శ్రీనివాస్‌రెడ్డికి 46 ఓట్లు పొంది అధ్యక్షులుగా, ఉపాధ్యక్ష పదవికి గోపాల్ ముదిరాజ్ 44 ఓట్లు సాధించి ఓట్లు పొంది మాణిక్ పాటిల్‌పై 15 ఓట్ల తేడాతో విజయం సాధించాడు. సంయుక్త కార్యదర్శిగా సోమశేఖర్ 38 ఓట్లు పొంది కార్తిక్‌గౌడ్‌పై ఒక ఓటు మెజార్టీతో విజయం అందుకున్నాడు. కోశాధికారిగా అనూష వి/యం సాధించారు. శ్రీనివాస్‌రెడ్డిని న్యాయవాదులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

గజ్వేల్ టౌన్, మార్చి 28 (ప్రభాతవార్త): గజ్వేల్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన కిరణ్‌సాగర్‌ను శనివారం గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ డాక్టర్ వహీద్, గుంటుకు శ్రీను, షకీల్‌పాషా, జహంగీర్, హసన్, చెప్యాల శేఖర్, కొడకండ్ల బాలు, న్యాయవాదులు పార్థసారధిరాజు, భాస్కర్ పాల్గొన్నారు.

డ్రగ్స్, గంజాయిని యువత దరిచేరనీయొద్దు

-గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ మూల స్వాతిగౌడ్

ప్రోమో రన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గజ్వేల్, మార్చి 28 (ప్రభాతవార్త): డ్రగ్స్, గంజాయిని యువత దరిచేరనీయవద్దని గజ్వేల్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ మూల స్వాతిగౌడ్ పిలుపునిచ్చారు. గజ్వేల్ రన్నర్స్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 12న ఉదయం 6 గంటలకు చేపట్టనున్న ప్రోమో రన్ పోస్టర్‌ను వారు కోర్టులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోజువారీ జీవితంలో వ్యాయామం, యోగా, క్రీడలపై ఆసక్తి పెంచుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం గజ్వేల్ రూరల్ సిఐ రవి రాజు, తొగుట సిఐ ఎస్‌కె.లతీఫ్, ఎస్ఐలు అరుణ్, మహిపాల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రఘుపతి, మానస, కృష్ణారెడ్డి, కోర్టు సూపరింటెండెంట్లు జ్యోతి నాథ్‌రెడ్డి, హనుమంతరెడ్డి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అష్టకాల కిరణ్ సాగర్‌రావు, ప్రధానకార్యదర్శి కరుణాకర్, న్యాయవాదులు పార్థ సారధిరాజు, హరికృష్ణలు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, నిఖిల్‌రెడ్డి, జంగం రమేష్‌గౌడ్, మధుసూదన్ రెడ్డి, కరుణాకర్, సత్యం, ఆంజనేయులు పాల్గొన్నారు.

నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ఎంపిడివో ఉమాదేవి

గుమ్మడిదల మార్చి 28 ప్రభాతవార్త : గుమ్మడిదల మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని మండలంలోని అభివృద్ధి పనుల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, స్థానిక సమస్యలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. సమస్యలకు సంబంధించిన నివేదికలను జిల్లాస్థాయిఅధికారులకు పంపినట్లు సమావేశంలో వెల్లడించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎంపిడిఓ ఉమాదేవి, తహసీల్దార్ పరమేశం సూచించారు. విద్యుత్, ఐకేపీ, ఆర్‌డబ్ల్యూఎస్, వైద్య శాఖల మధ్య పరస్పర సహకారం ఉంటేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని వారు పేర్కొన్నారు. అలాగే ఐకేపీ ద్వారా స్వయం సహాయక సంఘాలకు అందుతున్న రుణాలు, శ్రీనిధి ద్వారా లభించే ఆర్థిక సహాయం అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మహిళలకు మరింత ప్రాధాన్యం కల్పించేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. సమావేశంలో ఎంపీఓ దయాకర్ రావు, మండల అధికారులు, సర్పంచ్లు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలో చేరికలు...

కడువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కొలను బాల్ రెడ్డి

జిన్నారం, మార్చి 28, ప్రభాతవార్త : బొల్లారం డివిజన్ పరిధిలో పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చెరారు. జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీలో నివసిస్తున్న పలువురు యువకులు బొల్లారం మాజీ ఎంపీటీసీ అరూరు రత్నం ఆధ్వర్యంలో మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి తన చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివ, మున్నా, సర్వన, మని, రాజా, గోపి, మహేష్, వాసు, భరత్, వెంకటేష్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు టీ.సాయి కిరణ్ రెడ్డి, వి.శ్రీకాంత్ యాదవ్, బీరప్ప యాదవ్, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

రాజీమార్గమే రాజమార్గం : న్యాయమూర్తి కవితాదేవి

జహీరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త: రాజీమార్గమే రాజ్యమార్గమని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటి చైర్మన్ జి కవితా దేవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి మొహమ్మద్ అబ్దుల్ ఖలీల్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి దాసరి బ్లెస్సీలు అన్నారు. శనివారం పట్టణంలోని కోర్టులో జాతీయ మెగా లోక్‌అదాలత్ సమావేశంలో న్యాయమూర్తులు పాల్గొని కక్షిదారులకు పలు సూచనలు చేశారు. కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకుంటే సమయం ఆదా కావడంతో పాటు డబ్బులు మిగిలి పోతాయన్నారు. కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్, పబ్లిక్ ప్రాసిక్యూటరర్ అరవింద్ కిరణ్ కుమార్, డిఎస్‌పి బి సైదా నాయక్, న్యాయవాదులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

కేసులుపరిష్కరించి కక్షిదారులకు సర్టిఫికెట్లుఅందచేస్తున్న న్యాయమూర్తి

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

మాజీ ఎమ్మెల్యే ధర్నా చేయడం తగదు

కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు

సిర్గాపూర్, మార్చి 28, ప్రభాతవార్త: నారాయణఖేడ్-సిర్గాపూర్ రోడ్డు పనులు ప్రారంభం అయ్యాక మాజీ ఎమ్మెల్యే రోడ్డును నిర్మించాలని రోడ్డెక్కి ధర్నా చేయడం తగదని కాంగ్రెస్ నేతలు, ప్రజా ప్రతినిధులు అన్నారు. రెండేళ్ల నుంచి రోడ్డు పనులు గుర్తుకు రాని మాజీ ఎమ్మెల్యేకు రోడ్డు పనులు ప్రారంభం అయ్యాక రోడ్డెక్కడం ఏమిటని నిలదీశారు. రోడ్డు పనులు కొనసాగుతున్నా తను ధర్నా చేయడంతోనే కాంగ్రెస్ రోడ్డు పనులు ప్రారంభించిందని గొప్పలు చెప్పుకునేందుకే బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ధర్నా చేశారని మండిపడ్డారు. రోడ్డు పనులు త్వరలోనే పూర్తవుతాయని గుర్తు చేశారు. రోడ్డు పనులు ప్రారంభం అయినట్లు మాజీ ఎమ్మెల్యేకు కానరావడం లేదా అని నిలదీశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు యాదవరెడ్డి,, శ్రీనివాసరావుఉపాటిల్, కళ్యాణ్‌రావుఉ పాటిల్, శ్యాం ప్రసాద్, నగేష్, జైరాజ్, కృష్ణ, అబ్దుల్ హుషాన్, జమీల్, జుబేర్, అబ్రార్, మధు విఠల్ నాయక్, తుకారం, సుభాష్ కిష్టాగౌడ్, హలీమ్, విఠల్‌రావు పాటిల్, తేజరావు, దశరథ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభ్యులకు ముగిసిన శిక్షణ తరగతులు

న్యాల్‌కల్‌లో వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం దృశ్యం

న్యాల్‌కల్, మార్చి 28, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మొదటి విడతలో ఆయా గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు 5 రోజుల నుంచి నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు శుక్ర వారంతో ముగిసాయి. వార్డు సభ్యుల అధికారం, పాటించాల్సిన పద్ధతులపై, పంచాయతీరాజ్ చట్టంపై అధికారులు అవగాహన కల్పించారు.

సర్పంచ్‌లకు ముగిసిన శిక్షణ తరగతులు

సర్పంచ్‌ల శిక్షణా తరగతుల ముగింపు దృశ్యం

చౌటకూరు, మార్చి 28, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని మహిళా ప్రాంగణంలో మండలంలోని 15 గ్రామాల సర్పంచ్‌లకు 5 రోజులుగా కొనసాగుతున్న శిక్షణాతరగతులు శనివారంతో ముగిసాయి. సర్పంచ్‌లకు పంచాయితీ పరిపాలన, గ్రామీణాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవడం, గ్రామ సభల నిర్వాహణ, పంచాయితీ నిధుల వినియోగం, పారదర్శక పాలన, ప్రజల సమస్యల పరిష్కారం లాంటి అంశాలపై అధికారులు సర్పంచ్‌లకు అవగాహన కల్పించారు. సర్పంచ్‌లు పార్కల రాంరెడ్డి, చిన్నరోల్లపాటి అనసూయ రాజశేఖర్, నందికంటి రామచంద్రారెడ్డి, జైపాల్‌నాయక్, గొల్ల మల్లేశం తదితరులు శిక్షణ పొంది అధికారులచే సర్టిఫికెట్లు అందుకున్నారు.

వార్డు సభ్యుల ఫోరం మండల అధ్యక్షుడిగా గణపతి

వార్డు సభ్యుల ఫోరం మండల అధ్యక్షుడిని సన్మానిసున్న దృశ్యం

నాగల్‌గిద్ద, మార్చి 28, ప్రభాతవార్త: వార్డు సభ్యుల ఫోరం మండల అధ్యక్షుడిగా ఎన్.గణపతిని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన గణపతి తనను ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకున్న వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ వార్డు సభ్యులకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు కృషి చేస్తానన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

సిర్గాపూర్, మార్చి 28, ప్రభాతవార్త: కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందుకునేందుకు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వారికి మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అందచేశారు. మండల పరిధిలోని కడపల్ గ్రామానికి చెందిన బాసిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డికి రూ. 9 వేలు, గోసాయిపల్లి గ్రామానికి చెందిన చాకలి గోపాల్‌కు 30 వేల 5వందల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను భూపాల్‌రెడ్డి అందచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాపై అవగాహన సదస్సు

జోగిపేట, మార్చి28, (ప్రభాతవార్త): జోగిపేటలోని చేనేత, ఉన్ని సహకార సంఘాలకు సంబంధించి ఓటర్ల జాబితా-ఎన్నికల నిర్వహణపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట్రావు పలు సూచనలు చేశారు. ఓటర్ లిస్ట్ తయారీకి సంఘంలో ఓటు హక్కు కలిగిఉన్న సభ్యులు నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను సంఘాల పర్సన్ ఇంఛార్జ్‌లకు సాధ్యమైనంత త్వరగా అందచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో చేనేత సహకార సంఘం పర్సన్ ఇంఛార్జ్ వర్కల అశోక్, ఉన్ని సహకార సంఘం ఇంచార్జ్ రొడ్డె కిష్టయ్య, పెద్దగొల్ల మురళి, రాజెందర్, ఏడివో ప్రశాంత్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట్రావు

బిటి రోడ్డు నిర్మించాలంటూ మాజీ ఎమ్మెల్యే ధర్నా

సిర్గాపూర్, మార్చి 28, ప్రభాతవార్త: నియోజకవర్గ కేంద్రమైన నారాయణఖేడ్ నుంచి మండల కేంద్రమైన సిర్గాపూర్ మీదుగా మాసన్‌పల్లి వరకు బాటి రోడ్డును నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సిర్గాపూర్‌లో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తను ఎమ్మెల్యేగా ప్రాధినిద్యం వహిస్తున్న తరుణంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో నారాయణఖేడ్‌నుంచి సిర్గాపూర్ డబుల్ రోడ్డు నిర్మాణానికి 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించానని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డును నిర్మించకుండా నిర్లక్ష్యం వహించడం తగదని అన్నారు. రోడ్డుపై ప్రయాణించే వాహన చోదకులు, ప్రజలు నిత్యం పాట్లు పదుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయాణీకులు నిత్యం పడుతున్న పాట్లు కాంగ్రెస్ పాలకులకు కానరావడం లేదా అని నిలదీశారు. మంజూరైన రోడ్డును కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు.



బిటి రోడ్డును నిర్మించాలని ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, మాజీఎంపిపి ఉపాధ్యక్షులు మాధవ రావుపటేల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంజీవ రావుపాటిల్, సరర్పంచ్ తుకారం, ఉప సర్పంచ్ రమేష్, మాజీసర్పంచ్‌లు భూమ్‌రెడ్డి, సంజీవరెడ్డి, రవీందర్, బాలయ్య, బాలజీరావు, మాజీ ఎంపిటిసి సభ్యులు శాంతాబాయి, రమేష్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు యాదవరావు, యువత అధ్యక్షులు నర్సాగౌడ్, నాయకులు హనుమంత్‌రెడ్డి, వసీం, జబ్బార్, మహేందర్‌గౌడ్, ప్రసాద్, ప్రభుగౌడ్, సాయిలు, సాయిరాం, శ్రీనివాస్‌రెడ్డి, ధర్మానాయక్, నారియానాయక్ తదితరులు పాల్గొన్నారు.

చందంపేటలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న డీఈ యాదగిరి

నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి : డిఈ యాదగిరి

చిన్నశంకరంపేట, మార్చి 28,ప్రభాతవార్త: మండల పరిధి చందంపేటలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను వెగవంతంగా పూర్తి చేయాలని డీఈ యాదగిరి తెలిపారు. చందంపేటలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి నాయిని ప్రవిణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి పద్మ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా బిఆర్ఎస్ పార్టీ : మాజీ ఎమ్మెల్యే

పెద్దశంకరంపేట, మార్చి 27, ప్రభాతవార్త : ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో ముసాపేట, జూకల్, వీరోజిపల్లి, బద్దారం గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోనికి వచ్చిందని విమర్శించారు. రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోనికి రావడం ఖాయమన్నారు. ప్రజాసమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రోషన్రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మండల రైతుబంధు మాజీ అధ్యక్షుడు సురేష్ గౌడ్, బొండ్ల దత్తు,సర్పంచ్ విఠల్నాయక్, నాయకులు నర్సింలు, రవీందర్,విఠల్ గౌడ్,యాదులుస్సేన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఒక సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానం

మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

మెదక్, మార్చి 28, ప్రభాతవార్త : మెదక్ నేర రహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాల పాత్ర అత్యంత కీలకమని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులకు సమానమని ఆయన అన్నారు.మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మున్సిపల్ చైర్మన్, మాజీ చైర్మన్, కౌన్సిలర్ల సహకారంతో 60 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాల ప్రారంభోత్సవాన్ని జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. దొంగతనాలు, చోరీలు జరిగితే సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితులను సులభంగా గుర్తించి పట్టుకోవచ్చని చెప్పారు. ఇప్పటికే అనేక కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు కీలకంగా ఉపయోగపడినట్లు వెల్లడించారు. జిల్లాలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు. ప్రజల సహకారంతో మరింత భద్రత కల్పించడమే లక్ష్యమని చెప్పారు. ప్రతి కాలనీ, గ్రామంలో కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలపై నియంత్రణ సాధ్యమవుతుందని సూచించారు.దాతలకు జిల్లా ఎస్పీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, టౌన్‌సీఐ మహేష్, ప్రజాప్రతినిధులు, దాతలు, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

బెట్టింగ్ నిర్మూలిద్దాం-యువతను కాపాడుకుందాం

-సంగారెడ్డి జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్

సంగారెడ్డి టౌన్, మార్చి 28, ప్రభాతవార్త: ఐపిఎల్ క్రికెట్‌ను ఆటగా చూస్తూ సంబర పడాలని, పోటీలో ఎవరు గెలిచినా సంతోష పడాలే కాని బెట్టింగ్‌కు పాల్పడి తమ కుటుంబాలు రోడ్డు పాలు కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని సంగారెడ్డి రూరల్ ఎస్ఐ కె మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం నుంచి ఐపిఎల్ ప్రారంభం అవుతున్నందున యువత అత్యాశకు పోయిన సులభంగా డబ్బులు సంపాదించాలన్న దురాశతో బెట్టింగ్‌లకు పాల్పడుతూ డబ్బులో పోగొట్టుకుని నిండు ప్రాణాలను తీసుకుంటున్నారని, ఫలితంగా వారి కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని గుర్తు చేశారు. ఎవరైనా బెట్టింగ్‌కు పాల్పడితే 8712656746కు సామాచారం అందించాలని,, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ వివరించారు.

మాట్లాడుతున్న తహసీల్దార్ రజిని కుమారి

ఇసుక కొరత లేకుండా చర్యలు : తహసీల్దార్

రామాయంపేట, మార్చి 28, ప్రభాతవార్త : మండలం వ్యాప్తంగా ఇసుక కొరత తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ రజనీకుమారి ఆదేశించారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చేపడుతున్న ప్రజలకు ఇసుక సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులు తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శుల ద్వారా టీజీ ఎమ్ఐవి వెబ్‌సైట్‌లో ఇసుక బుకింగ్ చేసుకోవాలని ఆమె తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు టన్నుకు రూ.612 చొప్పున, ఇతర గృహ నిర్మాణాలకు టన్నుకు రూ.1123 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఇసుక సరఫరాలో పారదర్శకత పాటించడంతో పాటు ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆమె ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సమయంలో ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పిడిఎస్ పంపిణీపై కట్టుదిట్టమైన చర్యలు...

రామాయంపేట, మార్చి 28, ప్రభాతవార్త : మండలంలో ప్రజలకు సరైన పద్ధతిలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్(పిడిఎస్) సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ రజనీకుమారి సూచించారు. ఈ సందర్భంగా ఎఫ్ పి ఎస్ డీలర్లు (ఎఫ్ పి ఎస్ డి)తో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు.ఫెయిర్ ప్రైస్ (ఎఫ్ పి) షాపులలో సరుకుల పంపిణీ పారదర్శకంగా ఉండేలా చూడాలని, ప్రతి దుకాణంలో తప్పనిసరిగా బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్‌ను సక్రమంగా నిర్వహించడంతో పాటు అందుబాటులో ఉన్న సరుకుల వివరాలను నమోదు చేయాలని సూచించారు. అలాగే, లబ్ధిదారుల కేవైసీ ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎక్కడైనా అక్రమాలు లేదా నిరక్ష్యం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, ఎఫ్ పి ఎస్ డీలర్లు పాల్గొన్నారు.

మట్టిని అక్రమంగా తరలిస్తే చర్యలు: తహసీల్దార్

చౌటకూరు, మార్చి 28, ప్రభాతవార్త: అక్రమంగా మట్టి, ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ నామాల కిష్టయ్య హెచ్చరించారు. మండల కేంద్రమైన చౌటకూరులో అక్రమంగా మట్టి, ఇసుకను రవాణా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అనుమతులు లేకుండా అక్రమంగా రవాణాను ఇక సాగదని సూచించారు.

ముస్లాపూర్‌లో ఘనంగా దుర్గమ్మ జాతర ఉత్సవాలు

-వైభవంగా ఎడ్ల బండ్ల ప్రదర్శన

అల్లాదుర్గం, మార్చి 28, ప్రభాతవార్త: మండల పరిధిలోని ముస్లాపూర్‌లో దుర్గమ్మ తల్లి దేవతకు ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే జాతర ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా దుర్గమ్మ తల్లికి అందంగా అలంకరించిన ఎడ్ల బండ్ల ప్రదర్శన గ్రామంలోని పురవీధుల గుండా నిర్వహించారు. జాతర ఉత్సవాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని దుర్గమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామం నుంచి అత్తారింటికి వెళ్లిన గ్రామ ఆడపడుచులు దుర్గమ్మ జాతరను పురష్కరించుకుని కుటుంబ సభ్యులతో పుట్టింటికి చేరుకోవడంతో గ్రామంలో పండగ వాతావరణం కానవచ్చింది. ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా సిఐ రేణుకారెడ్డి, ఎస్ఐ శంకర్‌ల ఆధ్వర్యంలో బందోబస్తును నిర్వహించారు.

ముస్లాపూర్‌లో జాతర బండ్ల ఊరేగింపు దృశ్యం

రూ. 20 లక్షల వ్యయంతో స్విమ్మింగ్‌పూల్ పునరుద్ధరణ

సంగారెడ్డి మున్సిపాలిటీ, మార్చి 28, ప్రభాతవార్త క్రీడాభివృద్ధిలో భాగంగా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్‌పార్క్‌లో ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను శనివారం టీజేఐసీ చైర్మన్ నిర్మలాజయ ప్రకాశ్‌రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మాధురి, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనితసంతోష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మలా జయప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ, రాజీవ్‌పార్క్ పక్కన ఉన్న స్విమ్మింగ్‌పూల్‌ను మరమ్మతులుచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్రీడాభివృద్ధిలో భాగంగా రూ. 20 లక్షల వ్యయంతో ఈ పూల్‌ను పునరుద్ధరించినట్లు చెప్పారు. యువతలో క్రీడలపట్ల ఆసక్తి పెంపొందించడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడానికి ఇటువంటి సదుపాయాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ వనితసంతోష్ మాట్లాడుతూ, సుమారు పది సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ స్విమ్మింగ్‌పూల్ సరైన నిర్వహణ లేక నిరుపయోగంగా మారిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పూల్‌ను మరమ్మతులు చేయించి తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. పట్టణ ప్రజలకు మెరుగైన క్రీడా వసతులు కల్పించడం తమ లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని క్రీడాసదుపాయాలు అభివృద్ధి చేస్తామని తెలిపారు.యువజన సంక్షేమశాఖ మరియు స్పోర్ట్స్ అథారిటీ అధికారి అఖిలేష్‌రెడ్డి మాట్లాడుతూ, పిల్లల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో స్విమ్మింగ్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈత ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తుందని, శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. స్విమ్మింగ్‌పూల్‌ను ప్రజలకు అందుబాటులో ఉంచుతూ నెలవారీ, మూడు నెలల, ఆరు నెలల కార్డుల రూపంలో రేట్లు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి వయస్సు వారికి అనుకూలంగా సమయాలను కేటాయించినట్లు వెల్లడించారు.వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో సంగారెడ్డి ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా పిల్లలు, యువత పాల్గొనాలని అఖిలేష్‌రెడ్డి కోరారు. స్విమ్మింగ్ ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతోపాటు క్రీడా నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, క్రీడా విభాగం సిబ్బంది, కౌన్సలర్స్ , ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్‌పూల్‌ను ప్రారంభిస్తున్న నిర్మల జగ్గారెడ్డి

కారముంగిలో క్రికెట్ టోర్నిని ప్రారంభిస్తున్న సర్పంచ్ రవికుమార్

క్రీడలతో మానసికోల్లాసం : సర్పంచ్

నాగల్‌గిద్ద, మార్చి 28, ప్రభాతవార్త: మండల పరిధిలోని కారముంగిలో నిర్వహించనున్న క్రికెట్ టౌర్నమెంట్‌ను శనివారం గ్రామ సర్పంచ్ రవికుమార్ పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను సర్పంచ్ పరిచయం చేసుకుని క్రీడాస్ఫూర్తితో క్రికెట్ ఆడుకోవాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడలతో కలిగే ప్రయోజనాలపై వివరించారు. క్రీడల్లో ఎందరు పోటీ పడ్డా ఒక్కరే గెలుస్తారని, గెలుపు ఓటములపై ఆలోచించకుండా క్రీడాస్ఫూర్తితో క్రమ శిక్షణతో పోటీ పడాలని సూచించారు. కార్యక్రమంలో గుండురావు పటేల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

నేడు వీరశైవ ప్రజాప్రతినిధులకు సన్మానం

మనూర్, మార్చి 28, ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డిలోని పిఎస్ఆర్ గార్డెన్‌లో ఈ నెల 29వ తేదీన ఇటీవల ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వీరశైవ లింగాయత్‌లను (సర్పంచ్, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్) సన్మానించనున్నట్లు నారాయణఖేడ్ తాలుకా వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షుడు ఆనంద్ స్వరూప్ శెట్కార్ తెలిపారు. మనూరలో శనివారం ఆనంద్ స్వరూప్‌శెట్కార్ మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు జరిగే వీరశైవ లింగాయత్ ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమానికి మంత్రి దామోదర్ రాజనర్సింహా, ఎంపిలు సురేష్‌కుమార్ శెట్కార్, మాధవనేని రఘునందన్‌రావు, మాజీ ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకరర్, టిజి ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్‌రెడ్డి, నారాయణఖేడ్, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్‌లు నగేష్‌కుమార్ శెట్కార్, కూన వనిత సంతోష్‌లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు.

30న మనూర్‌లో నేత్ర వైద్య శిబిరం

మనూర్, మార్చి 28, ప్రభాతవార్త: ఈ నెల 30వ తేదీన మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ కంటి ఆసుపత్రి (బోధన్, బాన్సువాడ) ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిసున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే వైద్యశిబిరానికి 60 సంవత్సరాల వయసు వారు వెంట ఒక వ్యక్తిని, ఆధార్ కార్డు జిరాక్సు పత్రంలో శిబిరానికి చేరుకోవాలన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి ఆపరేషన్ నిర్వహించేందుకు అదే రోజు ఉచిత రవాణా సౌకర్యంతో తీసుకెళతామని, ఇద్దరికి ఉచిత భోజన సౌకరయం కల్పించడం జరుగుతుందన్నారు. అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి : ఎఎస్ఐ

చౌటకూరు, మార్చి 28 ప్రభాతవార్త: వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని ఏఎస్ఐ వెంకటేశం సూచించారు. చౌటకూరులో శనివారం రోడ్డు భద్రతపై పుల్‌కల్ ఏఎస్ఐ వెంకటేశం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనచోదకులు మద్యం తాగి వాహనాలను నడపరాదన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు చోదకులు సీటు బెల్టును ధరించి వాహనాలు నడపాలన్నారు. హెల్మెట్, సీటు బెల్టు పెట్టుకుని వాహనాల నడపడంతో కలిగే ప్రయోజనాలపై వివరించారు. ప్రతి వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వివరించారు.

ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాదాలను నివారిద్దాం

సంగారెడ్డి మున్సిపాలిటీ, మార్చి 28 ప్రభాతవార్త : తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో దత్తత గ్రామాలైన కల్పగుర్, అంగడిపేట్, మల్కాపూర్‌లలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు.కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ సహకారంతో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు దత్తత గ్రామాలలో ప్రజలకు వివిధ అంశాలపై ర్యాలీల ద్వారా అవగాహనను కల్పిస్తున్నారని తెలిపారు. అదే విధంగా కళాశాల వాలంటీర్లకు ట్రాఫిక్ నిబంధనలపై, సైబర్ క్రైమ్, ఫోక్ సో చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ట్రాఫిక్ ఎస్ఐలు సాయిలు, రాములు, గోప్యాచవాన్ మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ ని పాటించాలని, ట్రిపుల్ రైడ్ చేయడం నేరమని, వాహనాన్ని నడుపుతున్నప్పుడు ఓవర్టేక్ చేయరాదని, వాహనదారులు హెల్మెట్ ను లైసెన్సు ను, నంబర్ ప్లేట్ ను, ఇన్సూరెన్సు, పొల్యూషన్ చెకప్ సర్టిఫికెట్ను తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయ కుమార్, డాక్టర్ వాణి, డాక్టర్ జగదీశ్వర్, ట్రాఫిక్ పోలీస్ అధికారులు సాయిలు ,రాములు, గోప్య చౌహన్, ట్రాఫిక్ ఏఎస్ఐ ప్రకాష్ రావు, కానిస్టేబుల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

నారాయణఖేడ్, మార్చి 28 ప్రభాతవార్త : సమస్త ప్రాణుల సంరక్షణ ధ్యేయంగా నిరంతర సేవా కార్యక్రమాలతో ముందుండాలని ఖేడ్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాయి సంగమేశ్వర్ అన్నారు. శనివారం నెట్ డాటా డైరెక్టర్ తిప్పరాజు ప్రసాద్ సహకారంతో ఆర్థిక అవసరాలు ఉన్న దుర్గభవానికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, విద్యా సామాగ్రి, క్రీడా సామాగ్రి, రక్తదాన శిబిరాలు, ఉచిత కంటిచికిత్సలు ఇలా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ఇంచార్జ్ హెచ్ఎం రాజశేఖర్, జోన్ చైర్మన్ రాజ్‌కుమార్, సభ్యులు చంద్రశేఖర్ ఆచార్య, జైపాల్‌రెడ్డి, దన్‌సింగ్ హమీద్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నారాయణఖేడ్, మార్చి 28 ప్రభాతవార్త : నారాయణఖేడ్ మండలం నమ్లిమేట్ గ్రామానికి చెందిన బుచ్చిగారి నర్సింలు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుజ్జపు మచ్చేందర్ ఆదేశాల మేరకు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఇందులో జీఎంఆర్ టీం సభ్యులు నారాయణఖేడ్ మండలం రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నమ్లిమేట్ మాజీ సర్పంచ్ సత్యపాల్‌రెడ్డి, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాసంపల్లి అంజన్న, అశోక్, పవన్ రెడ్డి, నరసయ్య, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సందీప్, దయానంద్, తదితరులు ఉన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చిన్నశంకరంపేట, మార్చి 28,ప్రభాతవార్త: మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యాధికారి సాయి సింధూ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని సాయి సిందూ ప్రారంభించారు. 193 మంది రోగులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులను అందించనున్నారు. కార్యక్రమంలో వైద్యులు సుక్షేని, హీనా,కౌసర్, సాయి వెంకటేష్, అక్షయ్ కుమార్, ఐశ్వర్య, ప్రసాద్, హృదయ్, హారిక, నందిని, కుమారి, యాదగిరి తదితరులున్నారు.

ఘనంగా శివ పార్వతుల కళ్యాణం

చిన్నశంకరంపేట, మార్చి 28, ప్రభాతవార్త: శ్రీరామనవమిని పురస్కరించుకొని మండల పరిధి గవ్వలపల్లిలోని శివాలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి నామస్మరణతో శివాలయం మార్మోగింది. స్వామి వారి కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పట్లోరి రాజు, గంగా నరేందర్, గంగాధర్‌రావు, యాదవరావు, రమేష్‌గౌడ్, నవిన్‌రెడ్డి ఉన్నారు.

స్వయంభూ సోమేశ్వరాలయానికి రూ.10వేల విరాళం

జగదేవ్‌పూర్, మార్చి 28 (ప్రభాతవార్త): మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామంలో గల స్వయంభూ సోమేశ్వరాలయం అభివృద్ధికి భక్తులు ముందుకొస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ విభాగంలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన అర్థం సత్యనారాయణ రూ.10,116 రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి సహాయ సహకారాలు అందించాలని కోరారు.